# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 45

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






ఒక రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి అనతి కాలంలోనే అధికారంలోకి రావడం అరుదు. అటువంటి ఘనత సాధించారు నందమూరి తారక రామారావు. పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే ఏపీలో అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు అదే రికార్డును సొంతం చేసుకున్నారు దళపతి విజయ్. సరిగ్గా రెండేళ్ల క్రితం అంటే 2024 ఫిబ్రవరిలో తమిళిగ వెట్రి కళగం పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభించారు విజయ్.

ఒంటరి పోరులో 107 స్థానాలలో విజయ కేతనం..

# మరో ఎంజీఆర్‌గా



# ‘విజయ్’

## పార్టీ ఏర్పాటు చేసిన రెండేళ్లలోనే విజయకేతనం

**దశాబ్దాల రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను వెనక్కి నెట్టి గెలుపు బాట**

**సామాన్యుడిగా వచ్చి.. బలమైన ప్రభావం చూపి..**

**దళపతి విజయ్ సంచలన విజయం**

క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్ : తనకు రాజకీయాలంటే కేవలం వృత్తి కాదు.. ప్రజలకు సేవ చేసే పవిత్రమైన పని అంటూ చెప్పుకొచ్చారు. రాజకీయాలు నాకు హాబీ కాదు.. నా తపన అంటూ తేల్చి చెప్పారు.

తమిళనాడు (234)

| కూటమి పార్టీలు | 2026 | 2021 | తేడా |
|---|---|---|---|
| టీవీకే | 107 | - | +107 |
| డీఎంకే+ | 74 | 159 | -85 |
| ఏఐడీఎంకే+ | 53 | 75 | -22 |
| ఇతరులు | 1 | 0 | +1 |

★ మ్యాజిక్‌ఫిగర్ - 118

2లో

# బెంగాల్ గడ్డపై కాషాయ జెండా!



**దీదీ కంచుకోటను బద్దలు కొట్టిన కమలం ..గత ఐదేళ్లుగా పక్కా వ్యూహంతో బిజెపి**

గత ఎన్నికల్లో ఎదురుదెబ్బను గుణపాఠాలుగా

ఎమ్మెల్యేల అవినీతిపై చార్జ్ షీట్

పదివేల కిలోమీటర్ల పరివర్తన యాత్ర

మమతా బెనర్జీ వ్యతిరేక, హిందూ వ్యతిరేక ఓటర్ల ఏకీకృతం

బిజెపి విజయానికి అవే సోపానాలు



205 సీట్లతో భారీ విజయం నమోదు



బిజెపి అనుకున్నది సాధించింది. పశ్చిమ బెంగాల్ గడ్డపై కాషాయ జెండాను ఎగరవేసింది. తృణమూల్ కాంగ్రెస్ కంచుకోట ను బద్దలు కొట్టింది. 15 ఏళ్లుగా ఎదురు లేకుండా పశ్చిమ బెంగాల్ ను పాలించిన మమతా బెనర్జీకి గట్టి షాక్ తగిలింది. గతంలో రెండు సార్లు ప్రయత్నించి చతికిల పడిన కమలం పార్టీ పదునైన వ్యూహంతో మూడోసారి అధికారాన్ని హస్తగతం చేసుకుంది.

2లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సంచలనాలు నమోదు

- సిట్టింగ్‌స్థానం కొళత్తూర్‌లో స్టాలిన్‌కు ఎదురుదెబ్బ
- భవానీపూర్ స్థానంలో మమతకు పరాజయం
- కేరళలో లెఫ్ట్‌కు షాక్.. యూడీఎఫ్‌కు పగ్గాలు
- అస్సాంలో కమలం.. పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్
- శిష్యుడి చేతిలో రెండోసారి పరాజయం
- 35 ఏండ్లలో తొలిసారి ఓటమిపాలు



## ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

తమిళనాడు ఫలితమే ఇందుకు నిదర్శనం

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పోస్ట్

2లో

## కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

వ్యూహాత్మకంగా ప్రచార సరళి

కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ గౌడ్ తదితరుల ప్రశంసలు



2లో

## భవానీపూర్‌లో మమతా బెనర్జీ ఓటమి

సువేందు అధికారి చేతిలో 15వేలతో పరాజయం

ఎన్నికల ఫలితాలపై ..మమత లూటీ కామెంట్స్

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ కొనసాగింపు

**పాఠశాలల్లో మరోమూడేళ్ల కొనసాగేలా ఒప్పందం**

**మంత్రి లోకేశ్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని

3లో

## ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

**ఎన్‌డిఎ విజయంపై పవన్ అభినందనలు**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు.

# కేసీఆర్ పై మరో అస్త్రం

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్లపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

త్వరలో పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం

బీఆర్ఎస్ ను ఒత్తిడిలోకి నెట్టాలన్నదే లక్ష్యం?

కాళేశ్వరం పైనా సీబీఐ కోరుతూ కార్యాచరణ

2లో



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి మాజీ సీఎం కేసీఆర్ పైనా, బీఆర్ఎస్ కీలక నేతల పైనా కేసుల మీద కేసులు పెడుతున్న రేవంత్ సర్కారు.. ఇప్పుడు మరో అస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఛత్తీస్ గఢ్ వద్ద కొనుగోలు చేసిన విద్యుత్ పైనా, రాష్ట్రంలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లపై సీబీఐ దర్యాప్తు కోరనుంది. ఇందుకు సంబంధించి క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వంపై ఏవో కేసులు పెడుతూ..



## ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు

భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు

బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం

అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం

తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా




# బెంగాల్ గడ్డపై కాషాయ జెండా!

**(క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి):** బిజెపి అగ్రనేత అమిత్ షా వ్యూహం చక్కగా పనిచేసింది. పశ్చిమ బెంగాల్ బిజెపి చేతికి చిక్కడంతో కాషాయ దళంలో సంబరాలు మిన్నంటాయి.

దశాబ్ద కాలంగా దృష్టి.. దశాబ్ద కాలంగా భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2014లో మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు బెంగాల్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా అధికారంలోకి వస్తామని భావించింది భారతీయ జనతా పార్టీ. కానీ అధికారానికి కూత వేటు దూరంలో ఉండిపోయింది. నాడు పదివేల కంటే తక్కువ ఓట్ల తేడాతో 40 స్థానాలను కోల్పోయింది. 5000 ఓట్లు కంటే తక్కువ తేడాతో 20 స్థానాలను కోల్పోయింది. అయినా సరే 77 స్థానాలకే పరిమితం అయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది బిజెపి. అప్పటినుంచి గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందుగా వ్యవస్థీకృత మార్పులు తీసుకొచ్చింది బెంగాల్లో. అమిత్ షా తన నమ్మకస్తుడిగా ఉన్న సునీల్ బన్సల్ ను పార్టీ ఇన్చార్జిగా నిర్మించింది. టికెట్ల పంపిణీ విషయంలో అన్ని రకాల జాగ్రత్తలను తీసుకుంది. సెలబ్రిటీలతోపాటు ఫిరాయింపుదారులకు ప్రాధాన్యము ఇవ్వకుండా.. క్షేత్రస్థాయిలో పట్టున్న పార్టీ నాయకులకు పెద్దపీట వేసింది. పశ్చిమ బెంగాల్లో బిజెపి గెలవడానికి అవే సోపానాలుగా పని చేశాయి.

**మమతాకు అన్ని ప్రతికూలతలే..**

మమతా బెనర్జీ ఈసారి పట్టు బిగించలేకపోయారు. పరిస్థితులు కూడా ఆమెకు అనుకూలించలేదు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రాగానే మమతా బెనర్జీ అనుకూల అధికారుల బదిలీలు, ఐ ప్యాక్ పై ఈడి దాడులు ఆమె నువ్వు ఉక్కిరిబిక్కిరి చేశాయి. దీనికి తోడు ఈ సారి కేంద్ర బలగాలు మోహరించడంతో అధికార పార్టీగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దూకుడుకు అడ్డుకట్ట పడింది. మరోవైపు న్యాయస్థానాల వద్ద మమత సర్కార్ చేసిన తీవ్ర వ్యాఖ్యలు కూడా ఆ పార్టీ ఓటమికి కారణమయ్యాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీని టార్గెట్ చేసి నష్టపోయింది భారతీయ జనతా పార్టీ. ఈసారి ఆమెపై కాకుండా స్థానిక ఎమ్మెల్యేలను టార్గెట్ చేసుకుంది. వారి పనితీరుతో పాటు అవినీతిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. 220 నియోజకవర్గాల్లోని టీఎంసీ ఎమ్మెల్యేలపై చార్జ్ షీట్లు విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లడం.. పరివర్తన యాత్ర పేరుతో పది కిలోమీటర్ల పాదయాత్ర చేయడం.. టీఎంసి తన ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చడం వంటివి బిజెపికి కలిసి వచ్చాయి. అన్నింటికి తోడు మహిళల పథకాలు బిజెపికి వరంగా మారాయి. ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు, గర్భిణులకు 21 వేల రూపాయల సాయం, మహిళలకు ఉచిత బస్సు, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్త్రీలకు 33% రిజర్వేషన్, యువతకు నెలకు రూ.3000 భృతి, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఏక మొత్తంగా 15000 రూపాయల సాయం ప్రకటించింది. ధాన్యం మద్దతు ధర కూడా ప్రకటించింది. క్వింటాకు రూ. 3100 కొనుగోలు చేస్తామని ప్రకటించడం.. పీఎం కిసాన్ నిధిని 6000 నుంచి 9వేలకు పెంచుతామన్న హామీ ప్రజల్లోకి బలంగా వెళ్ళింది.

**బలమైన నేతలను ముందుంచి..**

ఈసారి మమతా బెనర్జీని ఓడించడం దాదాపు అసాధ్యం అన్న నిర్ణయానికి వచ్చిన భారతీయ జనతా పార్టీ కఠిన నిర్ణయాలు దిశగా అడుగులు వేసింది. జాతీయస్థాయి నేతలకంటే స్థానిక నాయకులకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి వారిని ముందున పెట్టింది. సువెందు అధికారి, సుఖాంత్ మజుందార్, దిలీప్ గోష్ వంటి వారిని ప్రయోగించింది. వారిని సమన్వయం చేసుకొని కేంద్రమంత్రి అమిత్ షా వ్యూహాలు పన్నారు. స్వయంగా 66 ర్యాలీలు చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ 18 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జేపీ నడ్డా అయితే 10 ర్యాలీలో పాల్గొని బిజెపికి మద్దతుగా ప్రచారం చేశారు. అన్నింటికీ మించి మమతా బెనర్జీ వ్యతిరేక వర్గాలను, ఇందు ఓటర్లను ఏకీకృతం చేయడంలో బిజెపి విజయం సాధించింది. అదే ఇప్పుడు బెంగాల్లో ఆ పార్టీని విజయ తీరాలకు చేర్చింది.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సంచలనాలు నమోదు

న్యూఢిల్లీ,మే4: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యూడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యూడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్‌డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరీలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస్9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు. న్యూఢిల్లీ,మే4(ఆర్ఎన్ఎ): ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాదించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది.

# ప్రస్తుత రాజకీయాలపై జనం విసిగిపోయారు

హైదరాబాద్,మే4: ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు. తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు.

# కేరళలో రేవంత్ ప్రచారం పనిచేసింది

హైదరాబాద్,మే4:కేరళలో కాంగ్రెస్ నేతృత్వం లోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించింద న్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ విజయం సాధించింది. ఈ విజయం వెనక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. యుడీఎఫ్ విజయంలో సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీలకంగా వ్యవహారించారని పేర్కొన్నారు. కేరళ సీఎం విజయన్‌పై.. రేవంత్ రెడ్డి నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారని గుర్తు చేశారు. కేరళ అభివృద్ధిపై విజయన్‌ను నిలదీయడం తోపాటు లేఖలు కూడా రాశారని పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేరళ ప్రచారంలో రేవంత్‌రెడ్డి వివరించారన్నారు. ఒక్క డైలాగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల దశను మార్చారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కొనియాడారు. ఆయన బ్రాండ్ కేరళలో ఉపయోగపడిందన్నారు. విజయన్ టైం అయిపోయిందని రేవంత్ ముందే చెప్పారని గుర్తు చేశారు. కేరళ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలు పార్టీ అభ్యర్థుల విజయాలకు దోహదపడ్డాయన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# మరో ఎంజీఆర్‌గా 'విజయ్'

కానీ తమిళ రాజకీయ పార్టీలు విజయ్ ను ఒక సినిమా నటుడి గానే చూసాయి. చాలా తక్కువగా అంచనా వేసాయి. అయితే రాజకీయ పార్టీ ప్రకటించిన నాడే తన స్టార్ డంను వదులుకున్నారు విజయ్. సినిమాలకు స్వస్తి పలికి పూర్తిస్థాయిలో రాజకీయాలకే తన జీవితం అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. ప్రతి అడుగు సంచలనం వైపు వేశారు. చివరకు తాను అనుకున్నది సాధించారు.

**ఆ రెండు పార్టీలకు ధీటుగా..**

తమిళనాడు రెండు బలమైన రాజకీయ పార్టీలు ఉన్నాయి. దశాబ్దాలుగా డీఎంకే, అన్నా డీఎంకే పునాదులు ఏర్పరచుకున్నాయి. సంప్రదాయ ఓటు బ్యాంకును సొంతం చేసుకున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో టీవీకేను ఏర్పాటు చేశారు విజయ్. ఆ రెండు పార్టీల మాదిరిగా సంస్థాగత నిర్మాణం లేదు. బలమైన క్యాడర్ అంతకన్నా లేదు. ఆర్థికంగా స్థితివంతమైన నేతలు లేరు. ఇటువంటి సమయంలో పార్టీకి కర్త,కర్మ, క్రియ అంతా విజయ్. అలాంటి కీలక సమయంలో చాలా వరకు ఎన్నికల ర్యాలీలను విజయ రద్దు చేసుకున్నారు. అతి తక్కువ ర్యాలీల్లో పాల్గొని. రెండు ద్రవిడ పార్టీలను వెనక్కి నెట్టి.. తమిళనాడు అతి పెద్ద సింగిల్ పార్టీగా అవతరించారు. అయితే ఎన్నికల ప్రచారం నుంచి విజయ్ వెనక్కి వెళ్లిపోయారంటూ ప్రత్యర్థులు ప్రచారం చేశారు. టీవీకే పార్టీ శ్రేణులు, విజయ్ అభిమానులు ఆందోళనకు గురయ్యారు. కానీ తన ర్యాలీలతో పాటు సభలకు భారీగా జనాలు తరలిరావడాన్ని.. ఆపై కరూర్ తొక్కిసలాట ఘటనను గుర్తుచేసుకొని విజయ్ వ్యూహాత్మకంగా ఈ ర్యాలీలు రద్దు చేసుకున్నారని స్పష్టంగా అర్థం అవుతోంది.

**చాలా వ్యూహాత్మకంగా..**

తమిళనాడు ఎన్నికల్లో విజయ్ ఒక వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ముఖ్యంగా తన ప్రసంగాల విషయంలో చాలా జాగ్రత్తగా తీసుకున్నారు. సుదీర్ఘ ప్రసంగాల జోలికి వెళ్లలేదు. జనాలకు అర్థమయ్యేలా తక్కువ స్పీచ్ తో ఆకట్టుకోవడం పై దృష్టి సారించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేను నటుడినే కానీ.. రాజకీయాల్లో నటించడానికి రాలేదు అంటూ ఆవేశపూరితంగా చేసిన ప్రసంగం ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. విజయ్ పార్టీకి మరో బలం అభిమాన సంఘాలు. ఈ ఎన్నికల్లో అవి కీలక పాత్ర పోషించాయి. రాజకీయాల్లోకి రాక ముందు నుంచి విజయ్ అభిమాన సంఘాలు బలంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఈ సంఘాలే పార్టీ ప్రచార బాధ్యతను చూసుకున్నాయి. అందుకే విజయ్ లేని లోటు తెలియనివ్వలేదు. రాజకీయాల్లోకి రాక ముందు నుంచే విజయ్ సామాజిక అంశాలపై తన గళం వినిపించారు. 2017లో నీట్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. రాజకీయాల్లోకి వచ్చాక ఆయన ప్రయాణం అంతా సులువుగా జరగలేదు. గత ఏడాది సెప్టెంబరులో కరూర్ లో ఆయన ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందారు. ఎన్నికల ముంగిట కుటుంబ వివాదం కూడా వెలుగు చూసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ నుంచి విడాకులు కోరుతూ ఆయన భార్య సంగీత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఆమె విజయ్ పై సంధించిన విమర్శలు రాజకీయ ప్రత్యర్థులకు అస్త్రంగా మార్చాయి. మరోవైపు విజయ్ నటించిన చివరి సినిమా జననాయగన్ సినిమాను కూడా సెన్సార్ బోర్డు బ్రేక్ వేసింది. అయితే ఈ వివాదాలపై విజయ్ స్పందించిన తీరు తమిళనాడు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. తాను అనుకున్న సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయ్ సక్సెస్ అయ్యారు.

**ఆకట్టుకున్న మేనిఫెస్టో..**

అన్నింటికీ మించి విజయ్ మేనిఫెస్టో ప్రజలను విశేషంగా ఆకర్షించింది. ఎన్నికల్లో విజయం సాధించేందుకు దోహద పడింది. మహిళలతో పాటు యువత ఆకట్టుకునేలా ఉంది. డీజిల్ పై సబ్సిడీ, బీమా, మత్స్యకారులకు రిలీఫ్ ఫండ్ వంటివి ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. యువత కోసం 25 లక్షల రూపాయల వరకు విద్య రుణాలు. మహిళలకు 2500 ఆర్థిక సాయం, ఏడాదికి ఆరు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమ్మాయిలకు పెళ్లి కానుకగా 8 గ్రాముల బంగారం వంటి హామీలు బలంగా పని చేశాయి. మరోవైపు తన సినీ చరిష్మ కూడా బలంగా పనిచేసింది. తమిళనాడులో ఎంజీఆర్, అన్నా దురై, జయలలిత మాదిరిగానే విజయ్ గెలుపుతో మరోసారి తమిళ ప్రజల సినీ అభిమానం నిజం అయింది. నిజంగా ఈ ఎన్నికల్లో డిఎంకె గెలుస్తుందని మెజారిటీ సర్వేలు అంచనా వేసాయి. ఒకే ఒక్క సర్వే మాత్రం తమిళనాడులో ఎంజీఆర్ మాదిరిగా విజయ్ సంచలన విజయం నమోదు చేయబోతున్నారని తేల్చింది. ఇప్పుడు అదే నిజం అయింది.

# కేసీఆర్ పై మరో అస్త్రం

వారిని ఆ కేసుల చుట్టూ తిప్పుతూ ఎన్నికల్లో తాము గెలిచేందుకు అధికార కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇంతకుముందు జరిగిన పంచాయతీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు ఇలాంటి పరిస్థితుల మధ్య జరిగినవే. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న పలు నిర్ణయాల్లో భారీగా అవినీతి జరగిందని, దానిపై విచారణ జరగాలంటూ ఆయా అంశాలపై కేసులు పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందన్న కేసు, ఫార్ములా ఈ-కారు రేసుపై కేసు.. ఇలా ఒక్కో సందర్భంలో ఒక్కో కేసు నమోదు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలోనూ పార్టీ అగ్రనాయకత్వాన్ని ప్రచారానికి వెళ్లకుండా, ప్రజలను కలిసే అవకాశం ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కేసీఆర్ వాటిని అధిగమిస్తూ.. బీఆర్ఎస్ శ్రేణుల్లో పార్టీ పట్ల విశ్వాసం నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

**పరిషత్ ఎన్నికల నేపథ్యంలో..**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలను పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలపై దృష్టి సారించే ప్రయత్నాల్లో ఉంది. దీంతో ఆ ఎన్నికలు వచ్చేనాటికి ప్రతిపక్ష బీఆర్ఎస్ ను ఆత్మరక్షణలోకి నెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం నాటి క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు జరిగాయి. ఇందులో.. బీఆర్ఎస్ హయాంలో ఛత్తీస్ గఢ్ నుంచి కొనుగోలు చేసిన విద్యుత్ కు సంబంధించి, దీంతోపాటు తెలంగాణలో నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ల పైనా సీబీఐ దర్యాప్తు చేయాల్సిందిగా కోరాలని క్యాబినెట్ నిర్ణయించింది. సరిగ్గా పరిషత్ ఎన్నికల ముందు దర్యాప్తు ప్రారంభిస్తే.. అది తమకు అన్నివిధాలా కలిసివచ్చే అంశమవుతుందని భావిస్తోంది. దీనిని కేసీఆర్ అండ్ కో ఎలా ఎదుర్కుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# భవానీపూర్‌లో మమతా బెనర్జీ ఓటమి

కోల్‌కతా,మే4: పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి గట్టి షాక్ తగిలింది. ఆమె పోటీ చేసిన భవానీపుర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15

వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. 2021లోనూ మమతా బెనర్జీని సువేందు అధికారి ఓడించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ పార్టీ తృణముల్ కాంగ్రెస్ వర్గాల్నిదిగ్భ్రాంతికి గురిచేశాయి. నాలుగోసారి అధికారం దక్కించుకోవాలని ఆశించిన మమతా బెనర్జీకి ఈ ఫలితాలు పెద్ద షాకే ఇచ్చాయి. ఈ ఓటమిపై స్పందించిన ఆమె, ఇది ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చిన గెలుపు కాదని, పూర్తిగా 'లూటీ' అని ఆమె ఆరోపించారు. ఫలితాల సరళిని బట్టి మమతా బెనర్జీ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పుడు బీజేపీ కమిషన్‌గా మారిందని ఆమె ఆరోపించారు. బీజేపీ సుమారు 100కు పైగా స్థానాలను లూటీ చేసిందని, దీనిపై తాము చేసిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అనైతిక విజయమని, సెంట్రల్ ఫోర్సెస్, కేంద్ర మంత్రుల అండతో చేసిన అక్రమమని ఆమె పేర్కొన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

న్యూఢిల్లీ,మే4: ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు. నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.




# ఆర్టిఏ చట్టానికి యాచారం పోలీసులు తూట్లు

## హాస్పిటల్ పై కేసు నమోదు చేసిన చేయలేదంటూ సమాచారం

## ఆర్ టీ ఏ కింద దరఖాస్తు దారునికి తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్

## తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వెనుక యాచారం పోలీసు మతలబు ఏమిటీ?!






**క్రైమ్ మిర్రర్ స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో :** సమాచార హక్కు చట్టం ( ఆర్టిఏ ) ద్వారా పారదర్శకమైన పాలన అందించాల్సిన బాధ్యత కలిగిన అధికారులే తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఓ ఘటన పోలీసుల పనితీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు దారులకు నిజాలను వెల్లడించాల్సిన అధికారులే, వాస్తవాలను మరుగున పెట్టి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం వెనుక మతలబు ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అసలేం జరిగిందంటే?**

ఒక సామాజిక కార్యకర్త సమాచార హక్కు చట్టం కింద యాచారం పోలీసులకు ఒక దరఖాస్తు చేసుకున్నారు. 07-03-2020 నుండి 22-09-2025 మధ్య కాలంలో యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏదైనా ఆసుపత్రులపై కేసులు నమోదు చేశారా? అని ప్రశ్నించగా, దానికి సమాధానంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్. హెచ్. ఓ ), తమ పరిధిలో ఎటువంటి కేసులు నమోదు చేయలేదని లిఖితపూర్వక సమాచారాన్ని అందించారు.

- అయితే, ఆర్టీఐ దరఖాస్తుదారునికి ఇచ్చిన సమాధానంలో పేర్కొన్న విషయాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు పొంతన లేకుండా పోవడం గమనార్హం. గత ఏడాది 21-06-2025 న యాచారం పోలీసులు, ఎంబీబీఎస్ విద్యార్హత లేకుండానే ' శ్రీనివాస పాలీ క్లినిక్ ' నిర్వహిస్తున్న గుండ్లపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తిపై భారతీయ న్యాయ సంహిత ( బి.ఎన్.ఎస్ ) కింద కేసు నమోదు చేశారు. సాక్షాత్తూ తమ స్టేషన్‌లోనే కేసు నమోదైనప్పటికీ, ఆర్టీఐ దరఖాస్తుదారునికి తప్పుడు సమాధానమిస్తూ తాము ఆసుపత్రిలపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని చెప్పడం వెనుక ఉన్న అసలు మతలబు ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
- వాస్తవాలను దాచిపెట్టి, ఆర్టిఏ దరఖాస్తుదారునికి తప్పుడు సమాచారం అందించిన సీఐపై కేవలం శాఖాపరమైన చర్యలు తీసుకుంటే సరిపోదని, ఆయనపై వస్తున్న పలు అవినీతి ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.
- "ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రులను వెనకేసుకొస్తున్నారా? లేక రికార్డులను కావాలనే తారుమారు చేస్తున్నారా?" అని ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ?ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించి, తప్పుడు సమాచారాన్ని అందించడం చట్టరీత్యా నేరం.
- అవినీతి ఆరోపణలు: తప్పుడు సమాచారం వెనుక ఆర్థిక లావాదేవీలు ఉన్నాయనే అనుమానం.
- ఉన్నతాధికారుల జోక్యం: ఈ ఉదంతంపై జిల్లా పోలీస్ కమిషనర్ స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
- సమాచార హక్కు చట్టాన్ని నీరుగార్చుతున్న ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకోకుంటే, వ్యవస్థపై సామాన్యులకు నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
- ఆర్టిఏ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారిపై తీసుకునే చర్యలు ఇవే...
- సమాచార హక్కు చట్టం ( ఆర్. టి. ఐ యాక్ట్ , 2005) లోని సెక్షన్ 20 ప్రకారం, బాధ్యతాయుతమైన అధికారి ( PIO - పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ) చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు ఉంటాయి. ప్రధానంగా ఈ క్రింది సందర్భాల్లో జరిమానాలు మరియు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు:
- 1. ఆర్థిక జరిమానా (ఫైనాన్షియల్ పెనాల్టీ )
- ఒక అధికారి సరైన కారణం లేకుండా ఈ క్రింది పనులు చేస్తే సెక్షన్ 20(1) ప్రకారం జరిమానా విధిస్తారు:
- దరఖాస్తును స్వీకరించడానికి నిరాకరించడం.
- నిర్ణీత కాలపరిమితిలో (సాధారణంగా 30 రోజులు) సమాచారం ఇవ్వకపోవడం.
- దురుద్దేశంతో సమాచారాన్ని నిరాకరించడం.
- తప్పుడు, అసంపూర్ణమైన లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఇవ్వడం.
- అడగబడిన సమాచారాన్ని నాశనం చేయడం లేదా అడ్డుకోవడం.
- జరిమానా వివరాలు:
- ఆలస్యమైన ప్రతి రోజుకు 250 చొప్పున జరిమానా విధిస్తారు.
- ఈ మొత్తం గరిష్టంగా ?25,000 వరకు ఉండవచ్చు.
- ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ జరిమానాను అధికారి తన సొంత జీతం నుండి చెల్లించాల్సి ఉంటుంది, ప్రభుత్వం చెల్లించదు.
- 2. క్రమశిక్షణ చర్యలు (Disciplinary Action)
- సెక్షన్ 20(2) ప్రకారం, ఒక అధికారి పదేపదే చట్టాన్ని ఉల్లంఘించినా లేదా కావాలనే సమాచారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినా, కేంద్ర లేదా రాష్ట్ర సమాచార కమిషన్ సదరు అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వ శాఖకు సిఫార్సు చేస్తుంది. దీనివల్ల:
- అధికారి సర్వీస్ రికార్డుపై ప్రభావం పడవచ్చు.
- శాఖాపరమైన విచారణలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.
- 3. నష్టపరిహారం (జశీఎజూవఅయ్‌అశీఅ)
- ఒకవేళ అధికారి సమాచారం ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తుదారుడికి ఏదైనా నష్టం వాటిల్లితే, ఆ నష్టాన్ని భర్తీ చేయమని (సెక్షన్ 19(8)(ఎ) ప్రకారం) సంబంధిత ప్రభుత్వ కార్యాలయాన్ని కమిషన్ ఆదేశించవచ్చు.



## మారణహోమం 1990 చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా మారణ హోమం 1990 చిత్రం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగినది. చిత్ర బృందం హీరో బంధు నరేష్ విలన్ వట్టం రవి(పండు) విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఈరోజు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా హీరో బంధు.నరేష్ మాట్లాడుతూ ఎన్.కే.ఎస్ ఫిలిమ్స్ సమన్విత ప్రెజెంట్స్ లో రాబోతున్న మారణహోమం 1990 చిత్రం యదార్ధ సంఘటనల ఆధారంగా నేటి సమాజం కు దగ్గరగా ఉండే చిత్రంగా అభివర్ణించారు. మణుగూరు వాస్తవ్యులం కావడం వలన ఉమ్మడి ఖమ్మం జిల్లా కళాకారులుగా చిత్ర యూనిట్ తో ప్రమోషన్లను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు మీ ముందుకు రావడం జరిగిందని త్వరలో థియేటర్లో రిలీజ్ కానున్న మరణహోమం 1990 చిత్రాన్ని ప్రతి ఒక్కరు చూసి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు కోడిరెక్క ఉమాశంకర్ మరియు గోగుల చంద్రశేఖర్ అధ్యాపకులు సతీష్ మోహన్, కల్లేపు అఖిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్.. కేసు నమోదు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు నూతనకల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎడవెల్లి గ్రామానికి చెందిన మన్నెం వంశీ తన ట్రాక్టర్ ( ఝా-29-్రా-3046 )తో ఎడవెల్లి శివారులోని పాలేరు వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఇసుక అవసరమున్నవారు తప్పకుండా మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి వచ్చాక బిక్కుమళ్ళ నుండి ఇసుక తరలించాలని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మే 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతు వేదికలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై లబ్ధిదారులు సికిలమెట్ల లక్ష్మి ప్రసన్న, బచ్చనబోని సృజన, బాకారం మమత, భూపని కావేరి, చిలువేరు ఉమామహేశ్వరి, కట్ల ఉషశ్రీ, కుర్మతి వసంత, నాతి సాయి గీత, రాచకొండ అశ్విని, రాసాల స్రవంతి, ఇష్టం సుప్రియ, చిలువేరు ప్రసన్న, మెగావత్ హరిత లకు సర్పంచ్, ఎమ్మార్వో,వార్డ్ సభ్యుల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కులు వచ్చినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురపెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఆర్ ఐ జుబేర్, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కొనసాగుతున్న భూపంపి నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా




**ఆలేరు, మే 04(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి జిల్లావ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చి , మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధిలోని కే.బి.ఆర్ ఫంక్షణాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 11వ మహాసభ బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కేతావత్ లక్ష్మి అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో ఫామ్ హౌస్ ల పేరుతో, తోటల పేరుతో మళ్లీ కొంతమంది దగ్గరికి వందలాది ఎకరాల భూమి పొగవుతుందని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పంటలు పండే భూములను కూడా పడవ పెట్టి ఆహార కొరతను కూడా సృష్టిస్తున్నారని విమర్శించారు. నాడు సాయిధ రైతాంగ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో భూస్వాముల భూములు గుంజి పేదలకు పంచారని తెలిపారు. ఇంకా జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను, వివిధ పేర్లతో వందల ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి గుంజి రానున్న కాలంలో పేదలకు పంచుతామని తెలిపారు. పాలకులు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని గత 20 సంవత్సరాలుగా కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా కూలీల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 వందల రూపాయలకు ఇచ్చే విధంగా చట్టం చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి కూలీలకు పని దొరకడం లేదని ఉపాధి హామీ 200 రోజుల పని దినాలు కల్పించాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీల, ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమి, కూలీ, ఉపాధి, సంక్షేమం, వివక్షతలాంటి సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి పౌలు పాల్గొని మాట్లాడిన అనంతరం 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి పౌలు ఉపాధ్యక్షులుగా కేతావత్ లక్ష్మి, పుట్టల రత్నం, చెక్కిళ ఉపెంద్ర, సహాయ కార్యదర్శిగా సైదాపురం నరసయ్య, ఎలగందుల రాములు, గ్యార అండాలు, ఈరసరపు ఆంజనేయులు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గ్యార భాస్కర్, కోళ్ల సదానందం, శ్రీనివాస్, చెక్కిళ్ళ అంజమ్మ, గౌరమ్మ, కలమ్మ, లక్ష్మయ్య, ఉప్పలయ్య, సుధాకర్, రత్నం, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్ పై సమీక్ష సమావేశం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్, బడంగ్‌పేట్ సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అధ్యక్షతన శానిటేషన్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధాన రహదారులలో పరిశుభ్రత నిర్వహణ, చెత్త సేకరణ వ్యవస్థను క్రమబద్ధీకరించడం, ప్రతి వాణిజ్య దుకాణానికి డస్ట్‌బిన్ ఏర్పాటు, ఎస్సేటి వాహనాల ద్వారా క్రమం తప్పని చెత్త సేకరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. డిప్యూటీ కమిషనర్ అన్ని సూపర్వైజర్లకు ఉదయం 5:00 గంటల నుంచి విధుల్లో హాజరవుతూ, 7:00 గంటల లోపు చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని, శానిటేషన్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించబడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేదా అమలు లోపం సహించబడదని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశం ద్వారా నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి అధికారులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఈ గంగాప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రాము, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ కొనసాగింపు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసింది.

## ఆ మూడు రాష్ట్రాలు మార్పు కోరుకున్నాయి

అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వం లో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు.

దేశ రాజకీయాల్లో ఎన్నికల ఫలితాలు కేవలం గెలుపోటముల కథలు మాత్రమే కావు; అవి ప్రజల మనోభావాలకు అద్దం పట్టే సూచికలు. సోమవారం దేశంలో వెలుబడినఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు కూడా అలాంటి కీలక సందేశాలను అందిస్తున్నాయి.

**పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ఎదుగుదల**

భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్‌లో గణనీయమైన ప్రాభవాన్ని చూపించడం ఒక చారిత్రక మార్పుగా పరిగణించవచ్చు. సంప్రదాయంగా ప్రాంతీయ పార్టీలకు బలమైన కోటగా ఉన్న ఈ రాష్ట్రంలో బీజేపీ స్థిరంగా ఎదగడం, జాతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుంది. అయితే పూర్తి ఆధిపత్యం సాధించకపోయినా, ఈ పెరుగుదల భవిష్యత్తులో మరింత ప్రభావాన్ని చూపే సూచన. గతంలో కమ్యూనిస్టుల పాలనకు చరమగీతం పాడిన దీదీ 15 సంవత్సరాలు ఆ రాష్ట్రాన్ని ఉక్కు మహిళగా ఒంటి చేత్తో ఏలిన విషయం మరవరాదు. దేశాన్ని ఇందిరాగాంధీ ఇలా నైతే నడిపించిందో ఆమె అడుగుజాడల్లో నడిచిన దీదీ పశ్చిమబెంగాలను సైతం 15 సంవత్సరాలు దేశ ప్రజలందరినీ ఆకర్షించే విధంగా నడిపించిన విషయంలో ఎలాంటి సందేహం

## ఐదు రాష్ట్రాల ఎన్నికలు
## సంకేతాలు, సందేశాలు, భవిష్యత్ దిశ

అవసరం లేదు. మూడు సార్లు ఏకదాటిగా పాలన అందించినప్పుడు తప్పులను అందిపుచ్చుకొని బిజెపి అధికారంలోకి రావడం గొప్ప విషయం కాదనే విషయం ఆ పార్టీ అగ్రనాయకత్వం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

**ప్రజల తీర్పు: చెంపపెట్టు లేదా హెచ్చరిక?**

ఐదు రాష్ట్రాల ఫలితాలను కొందరు ప్రజల "చెంపపెట్టు"గా అభివర్ణిస్తున్నారు. నిజానికి, ఇది పాలకులకు హెచ్చరికగా చూడాలి. ప్రజలు అంధ విశ్వాసంతో కాకుండా, పనితీరు ఆధారంగా తీర్పు ఇస్తున్నారనే సంకేతం స్పష్టంగా కనిపిస్తోంది. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రజలు మార్పు కోరి అనే విషయాన్ని పాలక పక్షాలు గ్రహించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన అనే విషయాన్ని మేధావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**కేరళలో కమ్యూనిస్టుల స్థితి**

కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా ( మారక్సిస్ట్ ) ప్రభావం తగ్గిందని కొందరు వాదించినా, కేరళలో వామపక్షాల పట్టు పూర్తిగా సడలలేదనే విషయం స్పష్టంగా ఉంది. ఎన్నికల ఫలితాలు విడుదల కాగానే కొందరు సోషల్ మీడియాలో విపరీతంగా కమ్యూనిస్టులు టేక్ రెస్ట్ అని పోస్ట్ లు పెట్టడం నా దృష్టిలో సరైనది కాదు. ఎందుకంటే ప్రతి విషయం పట్ల తిరగబడే వ్యక్తి కమ్యూనిస్టు. ప్రత్యేకంగా కమ్యూనిస్టు అనేవాడు కుట్టుకుని రాడు. బానిసత్వం అనగదొక్కేటటువంటి వ్యక్తులు ఉన్నప్పుడు తిరగబడి న వాడే కమ్యూనిస్టు. కానీ కొంతమంది సోషల్ మీడియాలో విపరీతంగా పూలు చేయడం అనేది సూర్యుని మీద ఉమ్మి వేస్తే మన మీదనే పడ్డట్టుగా ఉంటుంది అనేది గ్రహించాలి. ప్రస్తుతం కేరళాలో అధికారంలోకి వచ్చిన కూటమి సెక్యులర్ భావజాలానికి ప్రజలు మద్దతు ఇస్తున్నారనే సందేశం కూడా ఈ ఫలితాల్లో ప్రతిఫలించింది.

**తమిళనాడులో కొత్త రాజకీయ ధోరణులు**

తమిళనాడు రాజకీయాల్లో తమిళగా వేత్రీ కాజహగం వంటి కొత్త శక్తులు ఎదగడం ఆసక్తికరం. ఎన్. టీ . రామ రావు తర్వాత దేశ రాజకీయాల్లో మార్పు తీసుకురాగల సామర్థ్యం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ అంచనాలు ఎంతవరకు నిజమవుతాయో కాలమే నిర్ణయించాలి. గతంలో ప్రాంతీయ పార్టీలు ఎన్నో వచ్చాయి కాలగర్భంలో కలిశాయి కానీ ఎంజీఆర్ జయలలిత ఎన్టీఆర్ దీదీ లాంటివాళ్ళు ప్రజలకు మంచి పాలన అందించి చరిత్రలో నిలిచారు. అలాగే తమిళనాడు దళపతిగా పేరుగాంచిన విజయ్ రాజకీయ రంగంలో అరంగేటంచేసిన తొలి ప్రయత్నం లోనే స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి రావడం సంచలనమే. కానీ గతంలో ప్రాంతీయ పార్టీలు పెట్టి ప్రజలకు అవసరమైన పాలనను అందించిన నాయకుల చరిత్ర కంటే మెరుగైన పాలన అందించడం కత్తి మీద సాము లాంటిదే.

**కమ్యూనిస్టుల ప్రభావం తగ్గుదల -- కార్పొరేట్ పెత్తనం?**

వామపక్షాల ప్రభావం తగ్గితే కార్పొరేట్ల ప్రభావం పెరిగే అవకాశముందనే వాదనలో కొంత వాస్తవం ఉంది. సమతుల్యత కోల్పోతే సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రజలు ఈ మార్పులను జాగ్రత్తగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో కమ్యూనిస్టుల ప్రభావం తగ్గింది అని చెప్పేవాళ్లు కార్పొరేటు ప్రభావం పెరిగి ప్రజలను బానిసత్వంలోకి నెట్టుతున్నారని వాస్తవం ప్రజలు మరవరాదు. మూడు రాష్ట్రాల్లో అధికార పార్టీ విజయం.కేంద్రంలో ఉన్న పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించడం రాజకీయంగా గొప్ప విషయం. కానీ ఓటింగ్ శాతం ( ఓటు షేర్ ) తగ్గిందనే విశ్లేషణలు కూడా వస్తున్నాయి. ఇది ప్రజల్లో మిశ్రమ స్పందన ఉన్నదనిసూచిస్తుంది .

**గెలుపు ఉన్నా పూర్తి మద్దతు లేదనే సంకేతం.**

హామీలు వైస్ పరిపాలన ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు అధికారంలోకి రావడానికి సహాయపడతాయి. కానీ వాటిని అమలు చేయడం ద్వారానే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం నిలబడుతుంది. లేకపోతే ఆ హామీలు కేవలం రాజకీయ వ్యూహాలుగా మిగిలిపోతాయి.

**ప్రజాపాలన -- కత్తి మీద సాము**

పాలక పక్షాలకు అధికారంలోకి రావడం ఒక దశ మాత్రమే. నిజమైన పరీక్ష ప్రజాపాలనలో ఉంటుంది. అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమం---ఆల్ తీస్ మస్ట్ అలీజినా . లేకపోతేప్రజల తీర్పు మారడానికి ఎక్కువ సమయం పట్టదు.ఈ ఎన్నికల ఫలితాలు ఒక విషయం స్పష్టం చేస్తున్నాయి---ప్రజలు ఇప్పుడు మరింత చైతన్యంతో ఓటు వేస్తున్నారు. ఏ పార్టీ అయినా, ఏ సిద్ధాంతమైనా, ప్రజల అంచనాలను అందుకుంటేనే నిలబడగలదు. లేదంటే ప్రజాస్వామ్యంలో మార్పు అనివార్యం.




మహేశ్వరం సతీష్
(సీనియర్ జర్నలిస్టు)
78158 45080


**జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది... సిరివెన్నెల సీతారామశాస్త్రి గార కలం నుండి జాలువారిన ఈ అక్షరాలు కేవలం ఒక సినిమా పాటలోని చరణాలు మాత్రమే కావు. ఈ నాలుగు మాటలలో ఒక అపురూపమైన జీవన తత్వం దాగి ఉంది. ఈ వాక్యాన్ని విన్నప్పుడు లేదా చదివినప్పుడు ప్రతి తెలుగువాడి గుండె నిండిపోతుంది.**



# జగమంత కుటుంబం నాది

కంటి అంచున ఒక చిన్న నీటి పొర తారట్లాడుతుంది. ఆత్మ ఒక తెలియని ఉద్వేగంతో ఉప్పొంగిపోతుంది. ఇది ఒక వ్యక్తిగత వేదనగా అనిపించినా, దీని లోతుల్లో ఒక మహోన్నతమైన జీవన సత్యం దాగి ఉంది. ఇది మన సనాతన ధర్మం బోధించిన వసుధైక కుటుంబం అన్న వేదవాక్యానికి ఒక ఆధునిక, సజీవ అనువాదం.ఈ అనంతమైన భూమిపై నడిచే ప్రతి మనిషీ తన సొంత వారే అని, ప్రతి కన్నీరూ తన గుండెను పిండే గాయమే అని, ఎదుటివారి పెదవులపై విరిసే ప్రతి నవ్వూ తన ఆనందానికి మూలమని భావించే వారు అరుదుగా

అన్నమయ్య కీర్తనల్లోని బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే.. నిండార రాజు నిద్రించు నిద్రయు నొక్కటే, అండనే బంటు నిద్ర అదియు నొక్కటే అన్న చరణాలు కులమతాల అతీతమైన సమానత్వాన్ని చాటిచెప్పాయి. త్యాగరాజు స్వరాలలోని భక్తి, శ్రీనాథుని కావ్యాలలోని మాధుర్యం అన్నీ మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దడానికే ప్రయత్నించాయి. మనమంతా ఒకే దైవం నుండి ఉద్భవించామని, ఒకే శ్వాసను పంచుకుంటున్నామని, ఒకే ఆకాశం కింద నివసిస్తున్నామని గ్రహించినప్పుడు.. నాది అన్న పదానికి అర్థం మారుతుంది. అది ఒక చిన్న ఇల్లు కాదు, ఒక ఊరు కాదు, ఒక దేశం కాదు ఈ మొత్తం జగత్తు నాది అవుతుంది.నేటి డిజిటల్ యుగంలో, సోషల్ మీడియా యుగంలో మనిషి వేలమందితో కనెక్ట్ అయి ఉన్నాడు. వేలమంది ఫ్రెండ్స్ , లక్షలమంది ఫాలోవర్స్ ఉంటున్నారు. కానీ, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అంతరంగంలో మనిషి అత్యంత ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడు. ఈ కృత్రిమ బంధాల మధ్య నిజమైన అనురాగం కరువవుతోంది. ఇలాంటి శీతలమైన ప్రపంచంలో జగమంత కుటుంబం నాది అన్న భావన ఒక వెచ్చని కౌగిలింత వంటిది.ఒక చిన్న చిరునవ్వు, ఒక చిన్న

ఉంటారు. అలాంటి మహోన్నత వ్యక్తులకు ఈ మాటలు కేవలం సాహిత్యం కాదు, ఒక ముక్తిమంత్రం.మనిషిలో ఉండే అత్యుత్తమ గుణం ఏది అంటే నిస్సందేహంగా అది ప్రేమ అని చెప్పవచ్చు. అయితే, ఆ ప్రేమ ఎక్కడ మొదలై ఎక్కడ ముగుస్తుంది అనేదే అసలైన ప్రశ్న. సాధారణంగా మనిషి ప్రేమ తన స్వార్థం చుట్టూ, తన కుటుంబం చుట్టూ పరిభ్రమిస్తుంది. కానీ, ఎప్పుడైతే ఆ ప్రేమ తన ఇంటి గుమ్మం దాటి, వీధిని దాటి, తన ఊరిని, రాష్ట్రాన్ని, దేశాన్ని దాటి యావత్తు మానవ జాతిని ఒక్కసారి ఆత్మీయంగా కౌగిలించుకుంటుందో అప్పుడే అది దైవత్వానికి సమానమవుతుంది.అటువంటి విశాలమైన హృదయంతో జీవించే వ్యక్తి ఈ చీకటి నిండిన సమాజానికి ఒక వెలుగు దీపం వంటివాడు. తన చుట్టూ ఉన్న స్వార్థపు చీకటిని తరిమికొట్టి, కరుణ అనే వెలుగును నింపే ఆ కాంతి, తరతరాలకు దారి చూపే ధ్రువతారలా నిలిచిపోతుంది. ఉపనిషత్తులు చెప్పినట్లు "ఆత్మవత్ సర్వభూతేషు" అంటే అన్ని జీవులలోనూ తనను తాను చూసుకోవడం. ఇదే అసలైన జ్ఞానం, ఇదే అసలైన మనిషితనం.మన తెలుగు సంస్కృతిలో "అతిథి దేవో భవ" అన్న మాట కేవలం ఒక నినాదం కాదు, అది ఒక సంప్రదాయం. తెలుగు వారి ఆతిథ్యం ప్రపంచ ప్రసిద్ధం. పాత తరం ఇళ్ళను చూస్తే, ప్రతి ఇంటి ముందు ఒక అరుగు ఉండేది. బాటసారులు విశ్రాంతి తీసుకోవడానికి, ఆకలితో ఉన్న వారికి గుప్పెడు మెతుకులు పెట్టడానికి ఆ అరుగులు సాక్ష్యాలుగా నిలిచేవి.ఒక తెలుగు ఇల్లు అంటే అది ఒక ఆశ్రమంలాంటిది. ఆ ఇంటి గడప తొక్కిన వారు ఎవరైనా సరే ఖాళీ చేత్తో వెళ్ళరు. కనీసం ఒక చిన్న ప్రేమతో కూడిన పలకరింపునైనా మూటగట్టుకుని వెళ్తారు. ఈ సంస్కారం మన పూర్వీకులు మనకిచ్చిన అమూల్యమైన వారసత్వం. జగమంత కుటుంబం నాది అన్న భావన ఈ మట్టి నుండే పుట్టింది. అది ఒక తెలుగు ఇంటి గడప దాటి, ఈ భూగోళమంతటా విస్తరించిన తెలుగు ఆత్మ యొక్క విశ్వరూపం.

గురజాడ అప్పారావు గారు ఎప్పుడో చెప్పారు దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా అని. ఈ మాటల్లో కేవలం దేశభక్తి మాత్రమే లేదు, అది విశ్వమానవ సంక్షేమానికి ఇచ్చిన ఒక పిలుపు. అపరిచిత వ్యక్తులలో కూడా ఆత్మీయులను వెతుక్కోవాలనే ఆ స్ఫూర్తి నేటికీ జగమంత కుటుంబం నాది అనే భావనలో ప్రతిధ్వనిస్తూనే ఉంది.సమాజంలో మనకు భిన్న రకాల వ్యక్తులు కనిపిస్తారు. కొందరు కేవలం తమ గురించి మాత్రమే ఆలోచిస్తారు. కొందరు తమ కుటుంబం బాగుంటే చాలనుకుంటారు. మరికొందరు తమ కులం, మతం లేదా ప్రాంతం కోసం బ్రతుకుతారు. కానీ, చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే ఈ సమస్త సృష్టి బాగుండాలని కోరుకుంటారు.అలాంటి వ్యక్తి అడుగు పెట్టిన చోట ఒక పువ్వు వికసిస్తుంది, ఒక దీపం వెలుగుతుంది, కునారిల్లుతున్న ఒక జీవితంలో ఆశ చిగురిస్తుంది. ఆ ప్రభావం కంటికి కనపడకపోవచ్చు, కానీ అది ఒక అంతర్వాహినిలా, నిశ్శబ్ద నదీప్రవాహంలా అందరి హృదయాలలో ప్రవహిస్తూనే ఉంటుంది. తన చుట్టూ ఉన్న ప్రతి మనిషికీ తోడుగా నిలబడే ఆ మహానుభావుడే నిజమైన హీరో . ఆయన ఏ హోదాలో ఉన్నా, ఎంతటి కటిక పేదరికంలో ఉన్నా ఆ హృదయంలో ఉన్న వెచ్చదనం, ఆ కళ్ళలో తొణికిసలాడే కరుణ, ఆ చేతులు అందించే నిస్వార్థ సహాయం అతన్ని ఒక సాధారణ మానవుడి నుండి మహానుభావుడిగా మారుస్తాయి. చరిత్ర పుటలు ఇలాంటి వారి పేర్లను స్వర్ణాక్షరాలతో లిఖించుకుంటాయి.జగమంత కుటుంబం నాది అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేది స్వామి వివేకానంద గారి చికాగో ప్రసంగం. వేదికపైకి రాగానే ఆయన అమెరికా దేశపు సోదర సోదరీమణులారా! అని సంబోధించగానే, ఆ హాలులోని వేలాది మంది ఒక్కసారిగా మంత్రముగ్ధులై చప్పట్లతో హోరెత్తించారు. ఎందుకంటే, అప్పటి వరకు ఆ వేదిక మీద ప్రసంగించిన మేధావులెవరూ ప్రేక్షకులను ఒక కుటుంబ సభ్యుల్లా చూడలేదు. కానీ వివేకానంద గారు ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా అనుభవించారు. ఆ అనుభూతి నుండి వచ్చిన ఆ పిలుపు ప్రపంచాన్ని కదిలించింది. అది భారతీయ సంస్కృతి సారాంశం అయితే, అది తెలుగు ఆత్మలో జగమంత కుటుంబం నాది గా రూపాంతరం చెందింది.ఒకరికి ఉపకరించే జీవితమే సార్థకమైన జీవితం. ఎదుటివారి కన్నీళ్ళు తుడిచే చేయే నిజమైన దేవుని చేయి. ఈ సత్యాన్ని వంటబట్టించుకున్న వారు నిజంగా ధన్యులు. వారి జీవితం ఒక నిరంతర సేవాయజ్ఞం. వారికి సంకుచిత ఆలోచనలు ఉండవు. వీరు నా వారు, వారు పరాయి వారు అన్న భేదభావం వారి దరి చేరదు. ఒక ఆకలి కేక విన్నా, ఒక అనాథ బిడ్డ కంటిలో నీరు చూసినా వారి మనసు విలవిలలాడుతుంది. ఒక వృద్ధుడు ఒంటరిగా నడుస్తుంటే వారి పాదాలు అప్రయత్నంగా ఆ వృద్ధుడికి తోడుగా సాగుతాయి. ఈ సహజసిద్ధమైన కరుణే ఈ విశ్వమానవ కుటుంబ భావనకి ప్రాణం.తెలుగు సాహిత్యం ఎప్పుడూ మనిషిని మనిషిగా ప్రేమించమని బోధించింది.

అభినందన, ఆపదలో ఉన్నప్పుడు అందించే ఒక చేయూత ఇవి చాలు, ఒక మనిషి జీవితాన్ని నిరాశ నుండి ఆశ వైపు మళ్ళించడానికి. అటువంటి అద్భుతమైన మార్పును తీసుకురాగలిగే ప్రతి వ్యక్తి ఈ భూమిపై దైవ స్వరూపుడే.మనం ప్రకృతిని గమనిస్తే అది నిరంతరం త్యాగమే చేస్తుంది. ఒక చెట్టు తన పండ్లను తాను తినదు, ఒక నది తన నీటిని తాను తాగదు, సూర్యుడు తన వెలుతురును తాను ఆస్వాదించడు. ఇవన్నీ ఇతరుల కోసమే జీవిస్తున్నాయి. అదే సృష్టి ధర్మం. మనిషి కూడా ఈ ధర్మాన్ని తూచా తప్పకుండా పాటిస్తే, తనలోని ప్రతిభను, జ్ఞానాన్ని, సంపదను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగిస్తే అప్పుడు అతని జీవితం ఒక పరిపూర్ణ కావ్యం అవుతుంది. అతని హృదయంలో జగమంత కుటుంబం నాది అన్న భావన నిండుగా వికసిస్తుంది.చివరగా చెప్పాలంటే, జగమంత కుటుంబం నాది అన్నది కేవలం ఒక కవి రాసిన కల్పన కాదు. ఇది యుగయుగాల నుండి మానవ అంతరాత్మలో నిగూఢంగా ఉన్న సత్యం. మన తెలుగు నేలలో, మన సంస్కృతిలో, మన పాటల్లో, మాటల్లో ఈ సత్యం నిరంతరం ప్రతిధ్వనిస్తూనే ఉంది.ఈ విశ్వమానవ ప్రేమ తత్వాన్ని పుణికిపుచ్చుకుని జీవించే ప్రతి వ్యక్తి ఈ సమాజానికి ఒక వెలకట్టలేని రత్నం. ఆ రత్నపు కాంతి తరతరాలకు మార్గదర్శకంగా మారుతుంది. ఈ మహోన్నతమైన జీవన దర్శనాన్ని స్వీకరించిన వారు తమ కోసం కాకుండా, పదిమంది కోసం జీవిస్తూ ధన్యులవుతున్నారు. వారి ప్రతి అడుగు ఒక ప్రార్థన, వారి ప్రతి శ్వాస ఒక సందేశం.జగమంత కుటుంబం నాది ఆ భావనను ఊపిరిగా మలచుకుని జీవించే మీరు, ఈ జగత్తుకు నిజమైన వెలుగు!ఈ ప్రయాణం ఇంకా కొనసాగాలి. మనలో ప్రతి ఒక్కరూ ఈ భావనను గుండెల్లో నింపుకుంటే, ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబంలా మారిపోతుంది. అక్కడ ద్వేషానికి తావుండదు, కేవలం ప్రేమ మరియు కరుణ మాత్రమే రాజ్యమేలుతాయి.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


# పకడ్బందీగా ఓట్ల లెక్కింపు

## భారీగా బందోబస్తు ఏర్పాటు

## బెంగాల్ కౌంటింగ్‌పై ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ,మే4: దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం పకడ్బందీగా చేపట్టారు. భారీ బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు సాగింది. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా భద్రత ఏర్పాటు చేశారు. బెంగాల్లో మరిన్ని బలగాలను మోహరించారు. టీఎంసీ, బీజేపీ మధ్య నువ్వా -నేనా అన్నట్లుగా పోటీ ఉన్న బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు వేళ..ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సీఎం మమతాబెనర్జీ సిద్ధమయ్యారు. ఆదివారమే తన పార్టీ కౌంటింగ్ ఏజెంట్లకు ఆ మేరకు దిశా నిర్దేశంచేశారు. బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీలకు గత నెలలో జరిగిన ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఆయా రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభమయ్యింది. ఎగ్జిట్‌పోల్ సర్వేలు భిన్న ఫలితాలను అంచనా వేయటంతో పోటీచేసిన రాజకీయ పార్టీల్లో ఫలితాలపై నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి

అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈసీ చర్యలు తీసుకుంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా అడ్డుకోవడానికి తొలిసారి క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డులను ప్రవేశపెట్టింది. తాజా ఎన్నికల్లో అందరి దృష్టి పశ్చిమ బెంగాల్‌పైనే నిలిచింది. ఇక్కడ 294 అసెంబ్లీ స్థానాలుండగా, నేడు 293 స్థానాల ఫలితాలను ప్రకటించనున్నారు. ఫాల్టా నియోజకవర్గంలో పోలింగ్‌ను ఈసీ రద్దుచేసింది. ఇక్కడ ఈ నెల 21న పోలింగ్ జరగనుంది. ఆమె పోటీ చేసిన భవానీపూర్ నియోజకవర్గం ఫలితంపైఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి నిలబడ్డారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఆయన మమతను ఓడించారు. బెంగాల్‌లో గత నెల 23, 29 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. దేశ చరిత్రలోనే అత్యధికంగా 92.47శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ఓట్ల లెక్కింపు కోసం దాదాపు 2.5 లక్షల మంది కేంద్ర బలగాలను నియమించారు. కేరళలో పోలింగ్‌కు ముందే కీలక పరిణామం చోటుచేసుకుంది. వామపక్ష కూటమి ఎల్డీఎఫ్‌ను వరుసగా రెండుసార్లు గెలిపించి చరిత్ర సృష్టించినసీఎం పినరయ్ విజయన్.. తనకు తానుగా సీఎం పేరును వదిలేసుకొని సంచలనం సృష్టించారు.



# ఘనంగా నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలు

## తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం విజయవంతం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక పరిశ్రమ ఆవరణలో ఉద్యోగులు కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది సంస్థ ఎండి శ్రీ నామ క్రిష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని తలసీమియా బాధితులకు సేవలు అందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కార్మికులు తెలిపారు. ఖమ్మంలో అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏవిపీ వై. కోటయ్య, సీనియర్ జనరల్ మేనేజర్ చౌదరి, కేన్ డీజీఎం అప్పారావు, ఏజిఎం, హెచ్‌ఆర్ నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆస్తి కోసం అనాథను చేసిన బంధువులు

- పదేళ్ల సాదియాకు దిక్కెవరు? • దత్తత తీసుకున్న తల్లిదండ్రులు మృతి
- ఆస్తిని కాజేసేందుకు పగబట్టిన బాబాయ్‌లు
- ప్రాణభయంలో చిన్నారి - జిల్లా కలెక్టర్, ఎస్పీలకు కన్నీటి విన్నపం




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తల్లిదండ్రులు లేని పిల్లలను అక్కున చేర్చుకోవాల్సిన బంధువులే.. ఆస్తి కోసం ఆ చిన్నారి పాలిట యముళ్లయ్యారు. చట్టబద్ధంగా దత్తత తీసుకున్న తల్లిదండ్రులు మరణించడంతో, ఆ పదేళ్ల బాలికను అనాథను చేసి, కోట్లాది రూపాయల ఆస్తిని కాజేయడానికి పక్కా స్కెచ్ వేశారు. కన్నతండ్రి అండగా నిలవాలని చూస్తున్నా, పలుకుబడి ఉన్న ఆ వ్యక్తులు చిన్నారి ప్రాణాలకు కూడా, ముప్పు తలపెడుతున్న ఘటన నల్లగొండ పట్టణంలో వెలుగులోకి వచ్చింది.

**అసలేం జరిగింది?**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలానికి చెందిన షేక్ హందు, తన చిన్న కుమార్తె సాదియాను 2016లో, నల్లగొండ పట్టణానికి చెందిన తన బంధువు మొహమ్మద్ ఖలీలుల్లా, ముంతాజ్ బేగం దంపతులకు చట్టబద్ధంగా దత్తత ఇచ్చారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 60/బికే-×ు/2016 ద్వారా ఈ దత్తత ప్రక్రియ పూర్తయ్యింది. నెల రోజుల వయసున్న సాదియా, వారి వద్దే పెరుగుతూ వారసురాలిగా ఎదిగింది. ?దురదృష్టవశాత్తూ, సాదియాను పెంచుకున్న తల్లిదండ్రులు ఖలీలుల్లా, ముంతాజ్ బేగం ఇద్దరూ అనారోగ్యంతో మరణించారు. ఇదే అదనుగా భావించిన ఖలీలుల్లా సోదరులు ముజామిల్, షకీల్, జమీల్, బావ మహబూబ్ లు సాదియా పేరున ఉన్న ఆస్తులపై కన్నేశారు. దత్తత తీసుకున్న తల్లితండ్రులు మరణించడంతో పదేళ్ల వయసున్న సాదియా, కన్న తల్లితండ్రుల చెంతకు చేరింది. సాదియాకు దక్కాల్సిన వారసత్వ ధృవీకరణ పత్రాలను, అధికారులతో మాట్లాడి సదరు వ్యక్తులు రిజెక్ట్ చేయించారు. తప్పుడు వివరాలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందడానికి రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చారని తెలుస్తుంది!? ఆస్తి దక్కదని తెలియడంతో, ఇప్పుడు ఆ చిన్నారిని ఆమెకు అండగా ఉన్న కన్న తల్లితండ్రులను సదరు వ్యక్తులు బెదిరింపులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. సాదియా ప్రాణాలకు ముప్పు ఉందని ఆమె తండ్రి షేక్ హందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్, ఎస్పీ గారూ..ఆ చిన్నారిని మీరే కాపాడాలి!**

న్యాయం కోసం ఆ కన్నతండ్రి తన కుమార్తెను తీసుకొని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. నా బిడ్డకు దక్కాల్సిన ఆస్తిని ఆ రాబందుల నుండి కాపాడండి, మాకు రక్షణ కల్పించండని ఆయన వేడుకుంటున్నారు. ఒకవైపు తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖం, మరోవైపు కన్నవారిలా చూడాల్సిన బాబాయ్‌లే శత్రువులుగా మారిన వైనం.. ఆ పదేళ్ల చిన్నారి కళ్లలో భయాన్ని నింపుతోంది. ఈ విషయంపై ?జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని, సాదియా పేరు మీద ఆస్తుల బదిలీ సజావుగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

తప్పుడు పత్రాలతో ఆస్తిని కాజేయాలని చూస్తున్న, సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వేడుకుంటున్నారు. ?చిన్నారికి తల్లితండ్రులకు తగిన పోలీసు రక్షణ కల్పించాలని, మానవత్వం ఇంకా చావలేదని నిరూపించాల్సిన బాధ్యత, ఇప్పుడు అధికారులపై ఆధారపడి ఉందని అంటున్నారు విషయం తెలిసిన జిల్లా ప్రజలు. ఆ పదేళ్ల సాదియా కన్నీరు తుడుస్తారనే నమ్మకంతో వేచి చూస్తున్నారు తల్లితండ్రులు...



# సమస్యలు నేరుగా తెలియజేయండి.. పరిష్కరిస్తాం: బీఎల్ఆర్



**మిర్యాలగూడక్రైమ్ మిర్రర్, మే 4:** మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాబోయే రెండేళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై విలేకరులతో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి సూచనలు కోరుతూ, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది” అని బీఎల్ఆర్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. నాకు రాజకీయాలు తెలియవు.. ప్రజలకు సేవ చేయడం మాత్రమే తెలుసు అంటూ ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి చేరడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ తీవ్ర అన్యాయానికి గురైందని విమర్శించిన ఆయన, అక్రమాలు, దౌర్జన్యాలు, నిర్బంధాలు రాజ్యమేలిన పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని చెప్పారు. మిర్యాలగూడ సర్వతోముఖాభివృద్ధికి మీడియా ప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రెండు సంవత్సరాల్లో మిర్యాలగూడ రూపురేఖలు మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని, మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకడుగు ఉండదని ఎమ్మెల్యే బీఎల్ఆర్ స్పష్టం చేశారు.

# మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- వర్షాలను దృష్టిలో ఉంచుకొని
- ఖమ్మం, మద్దులపల్లి, వైరా, వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి.
- ట్రాక్టర్లు తో బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి
- వ్యవసాయ అధికారులు కొనుగోలు సిబ్బంది అందుబాటులో ఉండాలి
- కొనుగోలు కేంద్రాల్లో అవినీతి పై చర్యలు తీసుకోవాలి
- కౌలు రైతులకు ఓటిపి సమస్యలు పరిష్కారం చేయాలి
- వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో పేర్లు మిస్ అయిన రైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోలు 126 తిరస్కరణ, మిల్లర్లు, తరగు అంశాలు పరిష్కారం చేయాలి
- రైతు సంఘాల సంయుక్త ప్రదర్శన, కలెక్టర్ కి వినతి
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి మరోవైపు వాతావరణ మార్పులు మూలం గా అకాల వర్షాలకు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్న రైతులు సమస్యలు పై సోమవారం రైతు సంఘాలు జిల్లా పరిషత్ నుంచి నూతన కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నూతన కలెక్టర్ దివాకర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, బిఆర్ ఎస్ రైతు విభాగం జిల్లా నాయకులు బంకా మల్లయ్య ఖమ్మం జిల్లా లో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదురు కుంటున్న సమస్యలు ను వివరించారు. ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న, రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు అయింది అని పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది అని తెలిపారు . కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఆలస్యం అవడం,కనీస సౌకర్యాలు కల్పించకపోవడం , గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేకపోవడం దిగుమతి ఆలస్యం పేరుతో అదనపు వసూలు కొన్ని కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది చేతివాటం వలన రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు అని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయ శాఖ ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు ఉండి మార్క్ ఫెడ్ జాబితాలో రైతుల పేర్లు కన్పించడం లేదని, కౌలు రైతులకు ఆన్లైన్ చేయకపోవడం వల్ల మొక్కజొన్న కొనుగోలు తీవ్ర జాప్యం జరుగుతుంది అని వివరించారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలంటే ఖమ్మం వ్యవసాయ మార్కెట్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో, వైరా వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి చేయాలి అని సూచించారు, రైతులు తమ ట్రాక్టర్లు ద్వారా దిగుమతి సెంటర్స్ కి మొక్కజొన్న బస్తాలు తరలింపు కి అవకాశం ఇవ్వాలి అని కోరారు. శనివారం , ఆదివారం కురిసిన వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కొనుగోలు కేంద్రాల్లో రైతుల పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా పట్టాలు అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని కోరారు, లారీలు దిగుమతి ఆలస్యం పేరుతో రైతులపై క్వింటాళ్ల కు వంద రూపాయలు భారం పడుతుందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో దిగుమతి అవకాశం ఇవ్వడం ద్వారా రైతులు తమ స్వంత ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు కు అవకాశం ఇవ్వాలి అని సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 126 తిరస్కరణ మిల్లర్లు తరగు అంశాలు పరిష్కారం చేయాలి అని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర్ రైతు ప్రతినిధులు లేవనెతిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పూర్తిగా ఆలకించి ఈ రోజు నుండి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న బస్తాలు దిగుమతి కి అవకాశం ఇస్తున్నాం అని, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లో కూడా దిగుమతి చేస్తామని , వరి ధాన్యం కొనుగోలు కూడా వేగవంతం చేస్తామని, ట్రాక్టర్లు ద్వారా బస్తాలు తరలింపు అవకాశం పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు, ఆవుల వెంకటేశ్వర్లు ,ఎస్ కె మీరా దుగ్గి కృష్ణ, తాళ్ళపల్లి కృష్ణ ప్రతాపనేని వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి పుచ్చాకాయల సుధాకర్, కొమ్మగంటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, పాశం అప్పారావు, కుసుపూడి మధు, గుర్రం కృష్ణయ్య, గద్దల పెట్టయ్య, మెకపోతుల శ్రీనివాసరావు , లక్ష్మణ్, చెరుకూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు


# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరం: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 04: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు



మాట్లాడుతూ... తడిసిన ధాన్యం కారణంగా రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశమైన కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ పరిశీలిస్తూ పరిస్థితులను సమీక్షించాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేసి రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించి ధాన్యం రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. సమగ్ర ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595



## డి జి పి సి వి ఆనంద్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన సివి ఆనంద్ ను మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు ఆకుల రాజేందర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు ముందుంటారని తెలిపారు.

## పుష్కరాలకు భారీ సిద్ధం.. కాళేశ్వరంలో తొలి పాలకమండలి మీటింగ్

**పుష్కరాల ముందు యాక్షన్ ప్లాన్ రెడీ**

**తాగునీరు, భద్రత, వసతి సదుపాయాలపై చర్చ**

**భారీగా వచ్చే భక్తులకు సమగ్ర ఏర్పాట్లు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం లో పాలకమండలి తొలి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకమండలి చైర్మన్ మోహన్ శర్మ అధ్యక్షత వహించగా, ఈఓ ఎస్ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా రాబోయే సరస్వతి అంత్య పుష్కరాలు (మే 21 నుంచి జూన్ 1 వరకు) సందర్భంగా భక్తులకు అందించాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, భక్తుల నివాసం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పుష్కరాల సమయంలో భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించారు.

## సెల్ టవర్ సమస్యను పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** సర్దార్ పటేల్ నగర్ లో ఏర్పాటు చేస్తున్న ఎయిర్ టెల్ టవర్ విషయం లో బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.సోమవారం ఉదయం జగదీష్ గౌడ్ కాలనీవాసులు ఏర్పాటుచేసిన సమావేశానికి వెళ్లి అందరి తో మాట్లాడి టవర్ ఏర్పాటు చేస్తున్న ఇంటి యజమాని కి ఫోన్ చేసి దాన్ని విరమించు కోవాలని అలాగే భవిష్యత్తులో టవర్ ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని తెలిపారు.దానికి అ యజమాని సానుకూలంగా స్పందించి విరమించు కుంటూనని తెలిపినట్టు తెలిపారు. తక్షణమే ఈ సమస్యపై స్పందించి చర్యలు చేపట్టినందుకు కాలనీ వాసులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాములు, కార్యదర్శి శ్రీకాంత్, మైసయ్య, యాదగిరి, సతీష్, కృష్ణ, ఇస్మాయిల్, నర్సింగ్,ఉపేందర్, బాబు, పవన్, శ్రీకాంత్, సురేష్, శివ, సాయి , శేఖర్,చిన్న, సురేష్ గౌడ్, రామూర్తి, శ్రీను, కవిత, నయోమి, నాగమణి, సావిత్రి, లక్ష్మీ, స్వర్ణ, ప్రశాంతి,మౌనిక, కాల్ నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### నిర్మాణ రంగ కార్మికుల పిల్ల కోసం దేశంలోనే

# తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్**





గండిపేట(క్రైం మిర్రర్): నిర్మాణ రంగ కార్మికుల పిల్ల కోసం దేశంలోనే తొలిసారిగా వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ పేర్కొన్నారు. నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వర్క్ సైట్ స్కూల్ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన కలిసి ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన కార్మికుల పిల్లలకు రక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించడమే ఈ పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. ఈ విద్యా కేంద్రం ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు లభించనుంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో వలస కార్మికుల శ్రమ ఎంతో ఉందని, వారికి రక్షణ కల్పించి భరోసానివ్వాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ శాఖలైన జిహెచ్ఎంసి, రెవెన్యూ, లేబర్ డిపార్ట్మెంట్‌లతో పాటు ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు, డెవలపర్లు సమిష్టిగా పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. చిన్నారులు ఈ దేశానికి ఆస్తి అని, వారిలో మంచి విలువలు నింపి, గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా ముందుకొచ్చిన రాజపుష్ప ప్రాపర్టీస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ క్యాంపుల్లో సరైన రక్షణ, మార్గదర్శనం లేని చిన్నారులు పెడదోవ పట్టే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్ల ఈ పిల్లలపై అఘాయిత్యాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీ తరహా కేంద్రాల ద్వారా పిల్లలకు క్రమశిక్షణ, మంచి ప్రవర్తన నేర్పించి, వారిని నేరాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం సైబరాబాద్ లో 100 కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాదిమంది చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని కోరారు. ముఖ్యంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం ద్వారా వారు త్వరగా నేర్చుకుంటారని సూచించారు. తక్కువ సమయం లో ఇంత చక్కటి ఆలోచన కు కార్యరూపం కల్పించిన నార్సింగి స్టేషన్ హౌస్ అధికారి హరికృష్ణా రెడ్డి కి సీపీ అభినందనలు తెలిపారు. సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపే క్రమంలో కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ను కూడా ఒక బాధ్యతగా తీసుకుంటామని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. బతుకుతెరువు కోసం వలస వచ్చిన కార్మికుల పిల్లలకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేసిన సైబరాబాద్ సీపీ ని ఆమె అభినందించారు. ఈ పిల్లలకు విలాసవంతమైన జీవితం ఇవ్వలేకపోయినా, ఒక మంచి వాతావరణాన్ని, భద్రతను కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వర్క్ సైట్ స్కూల్ కార్యక్రమం ఒక రోజుకు పరిమితం కాకుండా, ఒక శాశ్వత వ్యవస్థలా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. దుకోసం సీఎంసీ తరపున కేర్ టేకర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పిల్లల వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వలస కార్మికుల పిల్లలు సురక్షితమైన ప్రదేశంలో పెరుగుతూ, సమాజంపై నమ్మకంతో గొప్ప పౌరులుగా ఎదగాలని, ఈ దిశగా పోలీస్ శాఖతో కలిసి సైబరాబాద్ మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాజపుష్ప ఫౌండేషన్ పుష్పలీల మాట్లాడుతూ ప్రస్తుతం ఈ క్యాంప్ లో జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం వంటి రాష్ట్రాల నుండి వచ్చిన 58 మంది పిల్లల కోసం ప్రత్యేక విద్యా వసతులు కల్పించామన్నారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, రాజపుష్ప ప్రాపర్టీస్ తరపున ఒక మహిళా టీచర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేశంలోనే ఈ తరహాలో ఒక పూర్తిస్థాయి పాఠశాలను వర్క్ సైట్ వద్ద ప్రారంభించడం ఇదే మొదటిసారి కావచ్చునని ఆమె అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఇటువంటి పాఠశాలలను రాజపుష్ప ఫౌండేషన్ తరపున శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసి, కార్మికుల బిడ్డలకు విద్యా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆమె స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ వలస కార్మికుల బిడ్డలందరికీ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద లేబర్ క్యాంపుల్లోని పిల్లలకు పాఠశాల వసతి కల్పించి, వారు చదువుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. మధ్యహ్న భోజన వసతి కూడా అక్షయ పాత్ర ద్వారా అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజ పుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్ఓ హరికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

**రూ.2 లక్షలు, పిస్టల్, ఎయిర్ గన్, కత్తులు, సెల్‌ఫోన్లు, టిప్పర్ స్వాధీనం**

**11 కేసులు ఛేదన -- పలు రాష్ట్రాల్లో నేరాల ఒప్పుకోలు**

**నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 04:** అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను సంగారెడ్డి జిల్లా పోలీసులు అరెస్టు చేసి, కీలక కేసును ఛేదించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు. నిందితుల వద్ద నుండి రూ.2 లక్షల నగదు, ఒక పిస్టల్, ఒక ఎయిర్ గన్, రెండు కత్తులు, ఆరు సెల్‌ఫోన్లు, ఒక టిప్పర్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. నారాయణఖేడ్ పట్టణంలోని మనూర్ ఎక్స్ రోడ్ వద్ద 09-04-2026 నుండి 10-04-2026 మధ్య రాత్రి డీసీఎం వాహనం దొంగతనం జరిగిన ఘటనపై నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన మాలిపాటిల్ దత్తు ఫిర్యాదు చేయగా, నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ వివరించారు. సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించినట్లు తెలిపారు.

అనంతరం 03-05-2026 రాత్రి నారాయణఖేడ్ పట్టణంలోని పంచగామ కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న మహమ్మద్ ఖుర్షీద్ అహ్మద్(53), మహమ్మద్ జాఫర్ అలీ(55) లను అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద నుండి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో వీరు నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, సయ్యద్ సయీద్, షేక్ నిజాం తదితరులతో కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో వాహన దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. ఒక రాష్ట్రంలో వాహనాలను దొంగిలించి, మరో రాష్ట్రంలో విక్రయించడం ద్వారా పోలీసులను తప్పుదోవ పట్టించే విధంగా నేరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో ఖుర్షీద్ అహ్మద్, జాఫర్ అలీతో పాటు సయ్యద్ సయీద్, షేక్ నిజాం, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్‌లను అరెస్ట్ చేసినట్లు, నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, గులాం రబ్బానీ,



సలావుద్దీన్, బాబా, మొహ్సిన్ షా, రేహాన్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం 11 కేసుల్లో తెలంగాణ -- 5, కర్ణాటక -- 1, మహారాష్ట్ర -- 5 రాష్ట్రలలో నిందితులు పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ఖుర్షీద్ అహ్మద్‌పై గతంలో పలు వాహన దొంగతన కేసులు ఉన్నాయని, జాఫర్ అలీపై ఎన్‌డీపీఎస్ కేసులో జైలుకు వెళ్లిన చరిత్ర ఉందని చెప్పారు. ఈ కేసును ఛేదించిన సీసీఎస్ సంగారెడ్డి బృందం, నారాయణఖేడ్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పాములపహాడ్ గ్రామా విద్యార్థినులకు ఎమ్మెల్యే అభినందనలు..!

**10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన రాజకుమారి,యామిని**

**పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కారం**

**విద్యార్థినుల విజయాన్ని అందరూ అభినందించారు..**

క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ: నల్గొండ జిల్లా, మాడ్గులపల్లి మండలము, పాములపహాడ్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు యామిని, పేరబోయిన రాజకుమారి 2026లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం వారికీ అభినందన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారి ఉన్నత విద్య కోసం ప్రోసహకంగా ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, విద్యే విజయానికి



మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థినుల విజయాన్ని అందరూ అభినందించారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 5-5-2026


# ప్రభుత్వ ఆస్తిపై పంజా..బాధ్యులు ఎవరూ?

నిబంధనలు పక్కనపెట్టి అక్రమ విక్రయాలు

బహిరంగ వేలం లేకుండానే సామాగ్రి మాయం

అధికారుల పాత్రపై అనుమానాల మేఘాలు

కలెక్టర్ జోక్యం కోరిన బీఆర్ఎస్ మహిళా నేత




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పాత భవనాల డిమాలిష్ అనంతరం వెలుగులోకి వచ్చిన అక్రమాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాలకు చెందిన పాత గదులను కూల్చిన తర్వాత లభించిన విలువైన సామాగ్రిని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మంథని మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

**నిబంధనలు పక్కనపెట్టి అక్రమ విక్రయం**

సమాచారం ప్రకారం, పాఠశాలలోని 8 పాత గదులను డిమాలిష్ చేయగా, వాటిలో ఉపయోగించిన టేకు కలప, ఇనుప సామాగ్రి, ఇతర నిర్మాణ వస్తువులు ప్రభుత్వ ఆధీనంలో భద్రపరచాలి. అనంతరం బహిరంగ వేలం నిర్వహించి విక్రయించాల్సి ఉండగా, ఈ ప్రక్రియను పూర్తిగా విస్మరించి నేరుగా అక్రమంగా అమ్మినట్లు గీత ఆరోపించారు.

**ఎవరెవరి ప్రమేయం? అనుమానాల మబ్బులు**

ఈ అక్రమాల్లో కొందరు పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం కలిసి వ్యవహరించినట్లు అర్జీ లో పిర్యాదు చేసారు. ఎలాంటి అధికారిక వేలం నిర్వహించకుండా సామాగ్రిని విక్రయించడం వెనుక పెద్ద స్థాయి లోపలి కలయిక ఉందని కేదారి గీత అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజావాణిలో కలెక్టర్‌కు అర్జీ...**

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కేదారి గీత అర్జీలో కోరారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై, గ్రామ పంచాయతీ పాలక వర్గంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**అక్రమంగా విక్రయించిన సామాగ్రి తిరిగి స్వాధీనం చేయాలి**

అక్రమంగా విక్రయించిన ప్రభుత్వ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అర్జీలో పేర్కొన్నారు.

## సమ్మయ్య జ్ఞాపకార్థం యువతకు జెర్సీల పంపిణీ

సమ్మయ్య స్మృతిలో క్రీడాస్ఫూర్తి

సమ్మయ్య పేరుతో క్రీడలకు ప్రోత్సాహం

కుటుంబ సభ్యుల సమక్షంలో భావోద్వేగ కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మండలంలోని సూరారం గ్రామానికి చెందిన లేళ్ల సమ్మయ్య (చిన్నన్న) అనారోగ్య సమస్యతో మృతిచెందిన విషయం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆయన జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు సమాజానికి మంచి సందేశం ఇచ్చే విధంగా ముందుకు వచ్చారు. సమ్మయ్య కోడలు లేళ్ల మౌనిక ముక్తేశ్వర్ భూపాలపల్లిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న "గోల్డెన్ ఈగల్స్" జట్టుకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత తప్పుడు మార్గాల్లోకి వెళ్లకుండా క్రీడలను అలవాటు చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య కుమారుడు లేళ్ల ముక్తేశ్వర్, అల్లుళ్లు గడ్డం అశోక్ కుమార్, దేవులపల్లి కేశవ్, దేవులపల్లి కృష్ణ పాల్గొన్నారు. అలాగే మనుమలు అక్షయ్, చరణ్, సాయి, శ్రీహర్ష, ఆదిత్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మయ్యకు నివాళులు అర్పించారు. గ్రామంలో ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతకు మార్గదర్శకంగా నిలిచింది.

## రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది : పాల్వాయి స్రవంతి రెడ్డి

పలివెల ఐకేపీ సెంటర్ సందర్శన కిష్టాపురం బొడ్రాయి మహోత్సవంతో పాల్గొన్న స్రవంతి రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులను ఇబ్బందులు పెట్టకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని పలివెలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బి ఆర్ ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు.కొనుగోలు వేగవంతం చేయాలని,వడ్లు తెచ్చి రోజులు గడుస్తున్నా కాంటా పెట్టకపోవడం దారుణం అని మండిపడ్డారు. తరుగు పేరుతో దోపిడీ ఆపాలినీ ,నిబంధనల ప్రకారం 40.7 కేజీలు ఉండాల్సిన బస్తాకు, ఏకంగా 42 కేజీలు తూకం వేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు. వర్షం ముప్పు ఆకాశం మేఘావృతమై వర్షం ముప్పు పొంచి ఉన్నందున, రైతుల ధాన్యం తడవకముందే తక్షణమే కొనుగోలు పూర్తి చేయాలి.. రైతు పక్షపాతిగా బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రైతుల తరపున పోరాటం ఉధృతం చేస్తాం అన్నారు.

**విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న స్రవంతి :** మునుగోడు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ,ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.. మారగోని అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాస్ రెడ్డి,గజ్జల బాలరాజు గౌడ్,కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఆత్మకూరు ఎం, మే04/క్రైమ్ మిర్రర్ :** ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ మండల ప్రథమ స్థానంలో నిలిచిన దిగోజు విష్ణు ప్రసాద్, ద్వితీయ స్థానంలో నిలిచిన యాస సుధాకర్, అలాగే ముటకొండూరు గురుకుల పాఠశాలలో చదువుతూ 577 మార్కులు సాధించిన రంగ సింధూరకు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో యువజన మండలి కార్యాలయంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మోలుగూరి రాజు, రంగ శ్రీను, దిగోజు రామకృష్ణ, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, రాగటి సత్యనారాయణ, మజ్జిగ వెంకన్న, మురారిశెట్టి సందీప్, మజ్జిగ శ్రీశైలం, నాతి రాము, లోడి రవి, చెరుకు నవీన్, యాస శ్రీకాంత్, ఎలగందుల గణేష్,లోడి నిఖిల్, లోడి మధు, పంజాల వివేకానంద, నాతి వినయ్, జెట్ట కిరణ్, లోడి మహేష్, మాద మహేష్, నాతి నవీన్, చేపూరి సాయి,మల్ల సాయి, నాతి బిక్షపతి, మల్ల బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆత్మకూరు ఎం, మే04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి అభిషేకాలు, అర్చనలు సమర్పించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, ఆలేరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఆలయాన్ని భక్తిరసంతో నింపారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఆత్మీయంగా విన్నారు.తాగునీరు, రహదారులు,విద్యుత్,ఇండ్ల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు."ప్రజల ఆశీర్వాదాలే నాకు బలం ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత" అని ఎమ్మెల్యే ఐలయ్య స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.



## ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో

బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బిల్లగిరి ధనుంజయ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామ సమీపంలో సోమవారం రైతులు రోడ్డెక్కారు, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో వర్షానికి తడిసిన వరి మొక్కజొన్నలు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కి డిమాండ్ చేస్తూ ఖమ్మం వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు. భారీగా నిలిచిపోయిన వాహనాలు తడిచిన మొక్కజొన్నలు వడ్లను ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాని, రైతులు డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై గంటన్నర సేపు రైతులు రాస్తారోకో నిర్వహించారు భారీగా వాహనాలు నిలిచిపోయాయి విషయాన్నీ తెలుసుకున్న పోలీసులు అధికారులు సంఘటనా, స్థలానికి చేరుకుని రైతులతో నాయకులతో మాట్లాడారు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫోన్లో రైతులతో మాట్లాడారు పంటలను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బిల్లగిరి ధనుంజయ పిండిప్రోలు గ్రామ ఉపసర్పంచ్ చామకూరి రాజ్ కుమార్ జక్కుల వీరన్న గుంటి పుల్లయ్య చిర్రా కృష్ణయ్య బీఆర్ఎస్ వార్డు సభ్యులు రెడ్డిమల్ల నరేందర్ పులిగుజ్జు ఉపేంద్రమ్మ పలువురు నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 'ఇందిరమ్మ' తో సొంతింటి కల సాకారం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారమవుతుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య అన్నారు. సోమవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు బోనుగు చంద్రమోహన్,రాణి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కుంజా సూర్య హాజరై కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందన్నారు.పేదలను గుర్తించి వారి సొంతింటి కళను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేన్నన్నారు. అనంతరం రాజుపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల ముఖర్జీ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పటాన్‌చెరులో జనాభా గణనపై అవగాహన: పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 04:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం, రామచంద్ర రెడ్డి నగర్ కాలనీలో సోమవారం నాడు జీహెచ్ఎంసీ అధికారులు జనాభా గణన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సూపర్వైజర్ కేశవ్, ఎస్ఆర్పీ మల్లికార్జున్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.జనాభా గణన కార్యక్రమం ప్రాముఖ్యతపై అధికారులు ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి గారు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేయించుకుని, ఈ ప్రక్రియకు సహకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ... జనాభా గణనలో ప్రజలు ఖచ్చితమైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమాచారం ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయబడతాయని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి స్పందించి, తమ వివరాలను నమోదు చేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలం కమలాపురం గ్రామానికి చెందిన ల్యాగల భూపాల్ రెడ్డి ఏటూరునాగారంలో ఇటుకల తయారీ కేంద్రంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు 2000-2001 సంవత్సరంలో కమలాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో కలిసి చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థులు చిన్ననాటి మిత్రులు భూపాల్ రెడ్డి కుటుంబానికి సోమవారం 33,500 . రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని కూతురు పేరుమీద ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆయన భార్యకు అందజేశారు.భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి చిన్న నాటి స్నేహితుడు భూపాల్ రెడ్డి జ్ఞాపకాలను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకున్నారు.భూపాల్ రెడ్డి మృతి పట్ల స్పందించి ఆర్థిక సహాయ చేసిన మిత్రులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు రాజేష్, ఆళ్ల

# అగ్నికి ఆహుతైన గొర్రెలను పరిశీలిస్తున్న: సిపిఎం నాయకులు



## మిత్రుల మధుర కలయిక

**24 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సందడి... గురువులకు ఘన సన్మానం**

**రామకృష్ణాపూర్ మే 4(క్రైమ్ మిర్రర్):** కాలం మారినా స్నేహం మారదని నిరూపిస్తూ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (జెడ్పీఎస్) 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం భీమా గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 24 ఏళ్ల తర్వాత మిత్రులందరూ ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పురోగతిని చూసి గురువులు హర్షం వ్యక్తం చేస్తూ,తమను గుర్తుంచుకోవడం ఆనందదాయకమని తెలిపారు.సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల అనుభవాలను పంచుకుంటూ బాల్య స్మృతులను గుర్తుచేసుకున్నారు. సరదా ఆటపాటలతో వేడుకకు మరింత ఉత్సాహాన్ని తెచ్చాయి. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పలకరించుకున్న మిత్రులు ఆనందోత్సాహాలతో గడిపారు.ఇలాంటి సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని, భవిష్యత్తులో కూడా కొనసాగించాలని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం సమూహ ఫోటోలు దిగుతూ మిత్రులందరూ వీడ్కోలు తీసుకున్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

**ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**



**ఆత్మకూరు ఎం, మే04/క్రైమ్ మిర్రర్:** రైతులు పండించిన దాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏఐకెఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ ,పిఏసిఎస్,స్వచ్ఛంద సంస్థలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జరుగక ప్రభుత్వ వైఫల్యం,అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి నిరీక్షణ చేస్తున్నారని అన్నారు. 45 డిగ్రీల ఎర్రటి ఎండలో అవస్థలు పడుతున్నారని తెలిపారు.లారీల కొరత మూలంగా అన్ని వడ్ల కొనుగోలు సెంటర్ల వద్ద 100 నుండి 1000 బస్తాల వరకు బస్తాలు నిల్వ ఉండడం జరిగింది.ధాన్యం కొనుగోలు ఆగిపోయిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,జిల్లా కలెక్టర్,సివిల్ సప్లై అధికార యంత్రాంగం స్పందించి కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాకు రెండు నుండి నాలుగు కేజీల తరుగు తీస్తున్నారని, రైతుల వద్ద లారీల వారు బస్తాకు రెండు నుండి నాలుగు రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని అన్నారు.ఈ దోపిడీని అరికట్టాలని తెలిపారు. ఐకేపీ , పిఏసిఎస్,స్వచ్ఛంద సంస్థల సెంటర్లలో కనీసం సౌకర్యాలు లేవని టెంట్, మంచినీళ్లు, మెడికల్ కిట్ తదితర వసతులుండాలని అన్నారు. అకాల వర్షాలకు తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.రైతులు ఆరుగాలం కష్టపడి అప్పులపాలై పంట పండిస్తున్నాడని, కనీస మద్దతు ధర లేక వ్యవసాయానికి దూరం అవుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టే మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని అన్నారు.

## కల్వకుర్తి కోర్టు ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీనిధి నియామకం

**శాలువాతో సన్మానించిన కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి కల్వకుర్తి జూనియర్ కోర్టు ఇంచార్జి జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు ఎం. నాగరాజు తో పాటు కార్యవర్గ సభ్యులు బార్ అసోసియేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనిధి మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయ వాదులు కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్.వి వెంకటరెడ్డి , ఏ.వెంకటేశ్వరరావు, జే.లక్ష్మినారాయణ, బి. అమరేందర్, ఎస్. భాస్కర్ రెడ్డి ,జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




- కాలి బూడిదైనా కంకులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు
- కాలిన మొక్కజొన్న బస్తాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి
- డిప్యూటీ సీఎం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి
- మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి
- నిబంధనను లేకుండా పూర్తిస్థాయిలో రైతుల పంటను కొనుగోలు చేయాలి
- పాతర్లపాడు లోనే నష్టం సుమారు రూ.2 కోట్లు
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అగ్నికి రైతుల పంట ఆహుతి అయిందని, ఎటువంటి నిబంధనలు లేకుండా పూర్తిస్థాయిలో రైతుల పంటను కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఆదివారం అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంటను, మొక్కజొన్న బస్తాలను, గొర్రెల ను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, పాతర్లపాడు సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి సోమవారం పరిశీలించారు. అగ్నికి ఆహుతైన ఐదు ఎకరాల కుప్పబోసిన మొక్కజొన్న కంకులను, పొలంలోనే ఎకరంన్నర పంటను వారు పరిశీలించారు. అదేవిధంగా అగ్నికి ఆహుతైన 25 గొర్రెలను, మేకలను పరిశీలించారు. అనంతరం మృతి చెందిన గొర్రెల కాపరి వోబినబోయిన వీరబాబును పరామర్శించారు. వీరబాబు కి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రైతులు తాము నెల రోజుల నుంచి పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వారికి వివరించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం అధికారుల తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని రైతులు సిపిఎం నాయకులకు వివరించారు. కాలిపోతున్న మొక్కజొన్న పంటను, కాలిపోయి కండ్లు కోల్పోయిన గొర్రెలను మేకలను, వీరబాబు రోదనను చూసి నున్న నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాల్ రావు చలించి పోయారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రైతుల కష్టాలు పడుతుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. నాగలవంచ సొసైటీ పరిధిలో పాతర్లపాడు తో పాటు మరికొన్ని గ్రామాల రైతుల మొక్కజొన్నలను కాంటా వేసి గోడౌన్లకు తరలించకుండా పొలాలలో, కల్లాలలో ఉంచటం వల్లే ఆదివారం వచ్చిన మంటల్లో సుమారు 42 మంది రైతులకు చెందిన 120 ఎకరాల పంట కాలిపోయిందన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. ఇందులో కొందరు పంట పూర్తిగా కాలిపోగా మరికొందరి పంట పాక్షికంగా కాలిపోయిందన్నారు. రైతుల పంటను ఒకవైపు కొనుగోలు చేస్తామని చెబుతూ మరొకవైపు పంటను కొనుగోలు చేయకుండా రోజుల తరబడి పొలాలలో, కల్లాలలో ఉంచటం వల్ల రైతులకు ఈ నష్టం జరిగిందన్నారు. ఎటువంటి షరతులు, నిబంధనలు లేకుండా రైతు వద్ద ఉన్న మొక్కజొన్న పంటను మద్దతు ధరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో బాధిత రైతులను సమీకరించి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కమిషన్ల కోసం అయితే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వస్తారని, సుమారు రెండు కోట్ల రూపాయల పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించకపోవడం దారుణం అన్నారు. కమిషన్ల కోసమే భట్టి విక్రమార్క పనిచేస్తున్నారు తప్ప రైతుల సమస్యల పట్టించుకోరని వారు ఘాటుగా విమర్శించారు. నేటికీ పొలాలలో, కల్లాలలో వేలాది క్వింటాల మొక్కజొన్నలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలను రైతుల నుంచి కొనుగోలు చేయలేమని, చేతకాదని ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను చూస్తుంటే కన్నీరు వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి చూస్తుంటే డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో రైతులకు ఇటువంటి పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. ఆదివారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మొక్కజొన్న చెత్తకు నిప్పి పెట్టారని, ఆ నిప్పు దహనంలా వ్యాపించి రైతుల పంటను అగ్నికి ఆహుతి చేసింది అన్నారు. ఇదే సమయంలో పాతర్లపాడు గ్రామానికి చెందిన ఓబినబోయిన వీరబాబు తనకు చెందిన 200 గొర్రెలను పొలాల నుంచి ఇంటికి వస్తున్న సమయంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒక్కసారిగా వచ్చిన మంటలు, ఈదురు గాలులతో 200 గొర్రెలు ఆ మంటలో చిక్కుకుపోయాయి అన్నారు. భారీ ఎత్తున పొగ కమ్ముకోవటంతో పాటు గొర్రెల చుట్టూ మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో గొర్రెలు ఎటు వెళ్లలేక మంటలలోనే చిక్కుకుపోయాయి అన్నారు. మంటలలోనే 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయన్నారు. ఆదివారం రాత్రి మరో 10 గొర్రెలను మృతి చెందాయన్నారు. సుమారు 30 గొర్రెలు ఆ మంటలలో కాళీ కనిపించకుండా ఎటుపోయాయో తెలియటం లేదన్నారు. మరో సుమారు 50 గొర్రెల వరకు పాక్షికంగా కాలిన గాయాలతో ఉన్నాయన్నారు. సుమారు పది గొర్రెల వరకు మంటల వల్ల కళ్ళు కోల్పోయాయి అన్నారు. వీరబాబు కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, పాతర్లపాడు సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి, సిపిఎం నాయకులు ఓబినబోయిన అచ్చయ్య, వత్సవాయి జానకి రాములు, కొండ్రు జానకి రాములు, కటాబతినా వీరబాబు తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు, పాతర్లపాడు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో బాధిత రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అపార నష్టం

- కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం, మొక్కజొన్న బస్తాలు
- తీవ్ర ఆందోళనలో అన్నదాతలు
- తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి కాంటాలు వేసిన బస్తాలను తక్షణమే తరలించాలి సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం నాయకుల డిమాండ్





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆదివారం సాయంత్రం నేలకొండపల్లి మండల వ్యాప్తంగా ఉరుములు మెరుపులు గాలి దుమారంతో గంటకు పైగా కురిసిన అకాల వర్షంతో ధాన్యం మొక్కజొన్న రాశులు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నిలువ ఉన్న బస్తాలు సైతం సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించకపోవడంతో తడిసిపోయి రైతన్నకు తీవ్ర నష్టం కలిగించాయి. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండించిన అన్నదాతకు ఏడాది పొడవున అడుగడుగునా ఎదురవుతున్న అవాంతరాలు అన్నదాతను కంటిమీద కొనుకు్క లేకుండా చేస్తున్నాయి. దీంతో రైతన్న తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఒకవైపు ప్రకృతి, మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రతి ఏటా రైతన్న తీవ్రంగా నష్టపోతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు విత్తనం నాటింది మొదలు పంటలు చేతికందే వరకు నిత్యం నరకం చూస్తున్నారు. ప్రకృతి ప్రకోపాలను అధిగమించి అరకొరగా పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో కూడా కొనుగోలు కేంద్రాలలో అన్నదాత ఆందోళన పడుతూనే ఉన్నాడు. ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల అలసత్వం వల్ల సకాలంలో కొనుగోళ్లు జరగక, జరిగిన కాంటాలు వేసిన బస్తాలు సకాలంలో రవాణా జరగక అకాల వర్షాలకు కళ్ళ ముందే తడిసి ముద్దవుతున్న, వర్షపు నీటిలో కొట్టుకుపోతున్న ఏమీ చేయలేని దౌర్భాగ్య స్థితిలో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కాంటావేసి నిలువ ఉన్న బస్తాలను వెంటనే లారీల ద్వారా ఎగుమతి చేయాలని, కాంట వేయకుండా నిలువ ఉన్న మొక్కజొన్న రాశులను తక్షణమే కాంటాలు వేసి ఎగుమతులు చేసి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు కె.వి రామిరెడ్డి గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటాపురం గ్రామంలో కొనుగోలు కేంద్రంలోని అకాల వర్షంతో తడిసిన మొక్కజొన్న, ధాన్యం రాశులను సోమవారం వారు సందర్శించి రైతుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 40 వేల బస్తాలు కాంట వేసి ఉన్నాయని, రాత్రి కురిసిన అకాల వర్షానికి అవసరమైన పట్టాలు అందుబాటులో లేకపోవడంతో సకాలంలో వాటిపై కప్పుకోలేక పంట రాశులతోపాటు కాంటావేసిన బస్తాలు సైతం ముద్దాయ్యాయన్నారు. కాంటాలు వేసి 15 రోజులకు పైగా గడిచిన సకాలంలో మిల్లులకు తరలించకపోవడం సంబంధిత అధికారులు, నిర్వాహకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంటా వేసిన మొక్కజొన్న బస్తాలను రైతులే తమ ట్రాక్టర్లతో ద్వారా మద్దులపల్లి మార్కెట్ కు తరలిస్తే రైతులకు రవాణా ఖర్చులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బెల్లం పుల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఇంటూరు అశోక్, సర్పంచ్ ఏలూరు రామారావు, గుగులోతు వీరు, తాళ్లూరు శ్రీనివాసరావు, చావా ప్రవీణ్, భాగం మురళి, రైతులు జోగుపర్తి వెంకయ్య, గడిపూడు వెంకటేశ్వర్లు, గుడవర్తి శ్రీనివాసరావు, బోయినపల్లి వీరయ్య వై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో 72 ఫిర్యాదులు నమోదు.....

**అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగమే 41 ఫిర్యాదులు.....**



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పౌరుల నుంచి విశేష స్పందన లభించగా మొత్తం 72 ఫిర్యాదులు నమోదయ్యాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి అత్యధికంగా 41 ఉండగా, ఇంజినీరింగ్ 14, అర్బన్ బయోడైవర్సిటీ 5, స్పోర్ట్స్ 3, శానిటేషన్ 2, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్) 2, ఎలక్ట్రికల్ 1, అడ్వర్టైజ్‌మెంట్ 1, హౌసింగ్ 1, విజిలెన్స్ ఢ ఎన్‌ఫోర్స్‌మెంట్ 1, ఎస్టేట్స్ 1 ఫిర్యాదులు వచ్చాయి. కమిషనర్ సంబంధిత విభాగాధిపతులతో కలిసి ప్రతి ఫిర్యాదును సమీక్షించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులు అధికంగా ఉండటంతో వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక ట్రాకింగ్ ఐడి ద్వారా పర్యవేక్షిస్తూ పారదర్శకంగా పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# సిఐటియు బహిరంగ సభను జయప్రదం చేయండి: తుర్కపల్లి సురేందర్



క్రైమ్ మిర్రర్ వలిగొండ:ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే 140 వ సంవత్సరం సందర్భంగా సిఐటియు నిర్వహిస్తున్నారు మేడే ఉత్సవాల ముగింపు సందర్భంగా మే 7 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ హోటల్ వద్ద జరిగే గొప్ప బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం వలిగొండ మండల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చిందని అన్నారు.అంతేకాకుండా ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం సమ్మె హక్కు కార్మికులకు అనుగుణంగా జీతభత్యాలు సంక్షేమ పథకాలు లాంటివి ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. భారతదేశంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సులభతర వ్యాపారం పేరుతో అంబానీ అదాని వంటి పెట్టుబడిదారులు నిరాటకంగా దేశ సంపద కార్మిక శ్రమను దోచుకోవడానికి ఏ ఆటంకాలు ఉండకుండా,ఎలాంటి అడ్డంకాలు లేకుండా చేయడానికి ఈ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఫ్యాక్టరీల చట్టం 1948 ని మింగేసి వృత్తి పర భద్రత ఆరోగ్యం,వర్కింగ్ కండిషన్స్ కోడ్ 2020 ద్వారా కార్మికులను 12 గంటల వరకు పని చేయించుకునే అవకాశం మోడీ కల్పిస్తున్నారు, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ఎల్.టి సుబ్రహ్మణ్యం వంటి వారు లాభాపేక్షతో తృప్తి చెందక 12 గంటల నుంచి 18 గంటలు పని దినంతో పాటు సెలవు లేకుండా పని చేయాలని కోరుతున్నారు.ఈ కోడ్లు కార్మిక సంఘాలు ఏర్పడకుండా,ఉన్న సంఘాలు పోరాడకుండా, ఉద్యోగ భద్రత లేకుండా చేయడం పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా ఫిక్స్ టర్న్ ఎంప్లాయిమెంట్ నియామకాలకు అవకాశం కల్పించడం సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నాయి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎనిమిది గంటలకు బదులు 10 గంటల వరకు కార్మికులు పనిచేయించుకోవచ్చని వ్యాపారుల కుఅనుకూలంగాకార్మికుల శ్రమదోచుకోవడానికి అవకాశం కల్పిస్తూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చింది. అందుకే ఈ కార్మిక హక్కులనుకాలరాస్తున్న నాలుగు లేబర్ కోళ్ల రద్దుకై మే డే స్ఫూర్తితో మే 7 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ హోటల్ వద్ద జరిగే గొప్ప బహిరంగ సభలో వలిగొండ మండలంలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జన్ని జంగయ్య,గాడి పెల్లి నరసింహ రాపోలు ఎల్లయ్య పోలేపల్లి రాములు నరసింహ రాములు వెంకటేశం ఇస్తారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంచేయాలి లారీల కొరతను నివారించాలి: సిపిఎం డిమాండ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి లారీల కొరతను వెంటనే నివారించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందడి సత్తిరెడ్డిలు డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని వెలువర్తి,కేర్చిపల్లి వీర్లగడ్డ ఐకెపి కేంద్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహిస్తున్నామని చెప్తున్నప్పటికీ అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన కొనసాగుతున్నాయన్నారు,లారీల కొరత వల్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వెంటనే లారీల కొరతను నివారించాలన్నారు.ఒకవైపు వాతావరణ శాఖ మే 14 నుండి ఋతుపవనాల ప్రారంభం జరుగుతుందని దీంతో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్న ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడం వల్ల రైతులు నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. తరుగు పేరుతో అధిక తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని వెంటనే అధిక తూకాన్ని నివారించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మరియు మిల్లర్ల మధ్యన ఎదురవుతున్న సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపి రైతులు నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్నూరి ముత్యాలు,నాయకులు కందగట్ల సాయి రెడ్డి,దయ్యాల సత్యరాములు,లోడే మల్లేశం,కందడి శ్రీనివాస్ రెడ్డి,దయ్యాల చిన సత్యరాములు రైతులు పాల్గొన్నారు

# మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం

### అంటున్న బిజెపి నాయకులు ఆత్మకూరు ఎం గ్రామ పంచాయతీ ఉప సర్పంచు మజ్జిగ నరేష్



**ఆత్మకూరు ఎం, మే04/క్రైమ్ మిర్రర్:** మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ప్రతి బీజేపీ కార్యకర్తకు,ప్రతి దేశభక్తి భారతీయుడికి గర్వకారణం అని ఆత్మకూరు ఎం గ్రామ పంచాయతీ ఉప సర్పంచు బిజెపి నాయకులు మజ్జిగ నరేష్ అన్నారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వం, ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి పట్ల అంకిత భావానికి ప్రజలు మరోసారి తమ అపారమైన మద్దతును తెలియజేశారు. ఈ విజయం బీజేపీ సిద్ధాంతాలకు, పార్టీ శ్రేణుల కష్టానికి, ప్రజల విశ్వాసానికి ప్రతీక.ఈ సందర్భంగా విజయం సాధించిన అన్ని రాష్ట్రాల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. దేశవ్యాప్తంగా కమలం మరింత వికసిస్తూ, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.ప్రజల ఆశీర్వాదమే బీజేపీ బలం అభివృద్ధే మా లక్ష్యం అని ఆత్మకూరు ఎం ఉప సర్పంచు భారతీయ జనతా పార్టీ నాయకులు అంటున్నారు.

# నేరేడుచర్లలో భాజపా శ్రేణుల సంబరాలు



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (నేరేడుచర్ల):** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారం సాధించిన సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి,ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఐదు రాష్ట్రాల ఫలితాలు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. దేశాభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు,పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రజలు విశ్వాసం ఉంచారని అన్నారు.అలాగే రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయాలు రాబోయే కాలంలో మరింత బలమైన పాలనకు మార్గదర్శకంగా నిలుస్తాయని, పార్టీ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య,ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి,సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, ఉరిమల్ల రామ్మూర్తి, మెట్టు మధుసూదన్ రెడ్డి, గంధం శావయ్య, కడారి ఎల్లయ్య, కాంపల్లి నారాయణరెడ్డి, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, వెన్న సురేష్, ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి, బుస్సా విమల, చేపూరి కృష్ణవేణి, దేవిరెడ్డి నాగిరెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, రూపావత్ వెంకటేష్, , కోటేశ్వరరావు , కాట కృష్ణారెడ్డి, బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కొత్త తరం కోసం.. కొత్త స్వరం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ?ఈనెల 8న రంగారెడ్డి - పాలమూరు ఎత్తిపోతల పథకంపై భారీ ఆందోళనకు పిలుపుకై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవితని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై చర్చించారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి నుండి పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను పాండురంగా రెడ్డి అధినేత్రికి వివరించారు. కొత్త తరం కోసం కొత్త స్వరం అనే నినాదంతో యువతను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆశయాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.జిల్లా ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తి లేదని పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా, రంగారెడ్డి - పాలమూరు ఎత్తిపోతల పథకం విషయంలో జరుగుతున్న జాప్యంపై, రైతాంగ ప్రయోజనాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ ఈనెల 8న పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని అధినేత్రి కవిత దిశానిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. ?ఈ ఆందోళన కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ శ్రేణులు, రైతులు, మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పాండురంగా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా పక్షపాతిగా తెలంగాణ రక్షణ సేన ఎల్లప్పుడూ పోరాడుతుందని, భవిష్యత్తులో జిల్లా రాజకీయాల్లో టీఆర్ఎస్ కీలక పాత్ర పోషించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.



# స్విమ్మింగ్ పూల్ లో భద్రత ప్రమాణాలు పాటించాలి

### మందమర్రి,ఆర్కేపి పూల్ లను తనిఖీ చేసిన డీజీఎం (పర్సనల్) అశోక్

**మందమర్రి, మే 4 (క్రైమ్ మిర్రర్) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ సోమవారం మందమర్రి, రామకృష్ణాపూర్ స్విమ్మింగ్ పూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్విమ్మింగ్ పూల్‌లలోని వసతులు, నీటి శుద్ధీకరణ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా స్విమ్మింగ్ కోచ్‌లు,శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేశారు.పూల్ వద్ద నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈత శిక్షణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోచ్‌లు అప్రమత్తంగా ఉండాలని,భద్రతా ప్రమాణాల్లో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.సందర్శకులు,ఈత నేర్చుకునే వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని,స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో క్రమశిక్షణ పాటించాలని సూచించారు.శిక్షణ పొందుతున్న వారు కోచ్‌ల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమావేశం



**ఆత్మకూరు ఎం, మే04/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున మండల పరిషత్ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపైన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ఉపాధి హామీ కార్మికులను అధికసంఖ్యలో హాజరయ్యే విధంగా కార్మికులకు గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి పనుల గురించి అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం ఉపాధి హామీ ఏపీఓ మాట్లాడుతూ(1) గ్రామానికి 100 -200 మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని వారికి ఎన్ఎంఎంఎస్ హాజరు నమోదు చేయాలన్నారు.(2)ప్రతి గ్రామానికి సరిపడా పనులు గుర్తించి తీర్మానం పొందడం,పనులను సిద్ధంగా ఉంచడం.(3)ప్రతి50 మందికి ఒక మేట్ ను ఎంపిక చేసి రిజిస్ట్రేషన్ చేయడం.(4)పని ప్రదేశంలో కూలీలకు వసతులు ఏర్పాటు చేయడం.టెంట్, నీళ్లు,ఓఆర్ఎస్, మెడికల్ కిట్స్.(5)ఆక్టివ్ జాబ్ కార్డ్స్ గల కూలీలకు 100% ఈ కేవైసీ చేయడం.(6)ఇందిరమ్మ గృహాలకు టాయిలెట్స్ నిర్మాణం(12000/-)మరియు ప్రగతి.(7)ఇందిరమ్మ ఇండ్లకు 26700/- విలువ గల 90 పనిదినాలకు ఉపాధిహామీ ద్వారా వేతనాలు చెల్లించడం.(8)నర్సరీలు సంరక్షణ బ్యాగుల్లో విత్తనాలు మొలకెత్తడం - ఖాళీ బాగుల్లో వేరే చెట్లను నాటించడం - వనమహోత్సవ కార్యక్రమానికి పని ప్రదేశాలు గుర్తించి తీర్మానం అవ్వడం.(9)ఇంటింటికి ఇంకుడు గుంటల నిర్మాణం మరియు ప్రగతి.(10)ఊరు చివర మురుగు నీరు నిల్వ కోసం పెద్ద సోక్ పిట్ నిర్మాణం ఉ కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణం, ప్రగతి (ఎఈపిఆర్) మొదలగునవి సమావేశంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్,మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి,ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్,ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్,మండల పరిధిలోని గ్రామాల సర్పంచ్లు,ఉపాధి హామీ కార్యాలయం సిబ్బంది, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయాగ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పాలకవీడు మండల తహసీల్దార్ గా ప్రమీల



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (పాలకీడు):** పాలకవీడు మండల తహసీల్దార్‌గా కె సి .ప్రమీల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లాలో తహసీల్దార్ గా పని చేశారు బదిలీ పై నాగర్ కర్నూల్ నుండి పాలకవీడు కి రావడం జరిగింది.ప్రస్తుతం ఇంచార్జి తహసీల్దార్ గా పని చేస్తున్న కమలాకర్ సూర్యాపేట కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టి రికార్డులు పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# కార్మికుల పిల్లలకు ఉచిత క్రీడా శిబిరం

## 25 రోజుల పాటు160 మందికి శిక్షణ
## ప్రారంభించిన జీఎం రాధాకృష్ణ

**మందమర్రి, మే 4(క్రైమ్ మిర్రర్) :** కార్మికుల పిల్లల్లో క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) మందమర్రి ఏరియా కీలక అడుగు వేసింది. సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిబిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ సోమవారం ఘనంగా ప్రారంభించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,పోటీ ప్రపంచంలో నిలబడేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని జీఎం రాధాకృష్ణ అన్నారు.విద్యార్థుల్లోని సహజ ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా 25 రోజులపాటు నిపుణులైన కోచ్‌లతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.శారీరక దృఢత్వం,క్రమశిక్షణ పెంపొందించడంలో సంస్థ అండగా ఉంటుందని చెప్పారు.ఏరియా వ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో శిక్షణ



కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానంలో వాలీబాల్,ఫుట్‌బాల్‌లో 45 మంది, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్‌లో 45 మంది, సోమగూడెం భరత్ కాలనీ మైదానంలో ఫుట్‌బాల్,వాలీబాల్‌లో 45 మంది,బెల్లంపల్లి ఏఎంసీ-02 మైదానంలో ఫుట్‌బాల్‌లో 25 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు.మొత్తం 160 మంది విద్యార్థులకు 25 రోజులపాటు శిక్షణ



అందించనున్నారు.క్రీడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, డీజీఎం (పర్సనల్) సిహెచ్ అశోక్, సమన్వయకర్త కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లులకు తరలించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, మే 4 (క్రైమ్ మిర్రర్):** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని త్వరితగతిన ఆరబెట్టి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.సోమవారం మండలంలోని సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు.వర్షాల ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు పంపించాలని నిర్వాహకులకు సూచించారు.కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.రైతులు ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో త్రాగునీరు,నీడ, తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని చెప్పారు.రైతుల వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్ ద్వారా ధృవీకరించాలని,భూమి విస్తీర్ణం,పంట వివరాలను సరిచూడాలని సూచించారు.నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్ 80 ఫీట్ల రోడ్డుపై సమస్యలు.. ప్రజావాణిలో ఫిర్యాదు...




మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో అధ్వాన్నంగా మారిన 80 ఫీట్ల రోడ్డుతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చాలని, ప్రమాదాల నివారణకు వెంటనే సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వినోద్ రెడ్డి, భరత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహేష్ గౌడ్, లక్ష్మణ్, నరేంద్ర రెడ్డి, అభి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అందెల జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు వంటేరు నర్సింహ్మా రెడ్డి 59వ డివిజన్, అంబేద్కర్ నగర్ కాలనీలో బాలాపూర్ లోని చవాన్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి పారిశుద్ధ కార్మికులకు, పేద ప్రజలకు బిపి,షుగర్, కొలెస్ట్రాల్ , డెంటల్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఉదయ్ చాహన్ తో సలహాలు తీసుకున్న 300 మంది పేద ప్రజలకు నాయకులు జజాల మల్లారెడ్డి అల్పాహారం రాగి అంబలి అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల మధు, మాజీ కార్పొరేటర్ గౌరీ శంకర్, నాయకులు ఆంజనేయులు, నాగేశ్వర్ రావు, ప్రేమ్ చెంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, పణి చంద్ర కిరణ్, బీజేవైఎం నాయకులు జెడి పవన్, కరణ్ కుమార్, సిద్దు, మహిళా నాయకులు శ్రీమతి సునీత, నాగశ్రీ, సునంద, చవాన్ హాస్పిటల్ మార్కెటింగ్ ఇంచార్జ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఐక్యంగా ఉద్యమించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** 140వ మేడే దినోత్సవం సందర్భంగా జిల్లెలగూడ గూడ వార్డు ఆఫీస్ నందు సిఐటియు పిలుపుమేరకు యుటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జంగయ్య, సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు దాసరి బాబు, సీనియర్ సిఐటియు నాయకులు సుంకోజి యాదగిరి చారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన జిహెచ్ఎంసి కార్మికులు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమరవీరుల రక్త తర్పణం వల్ల వేలాదిమంది కార్మికుల బలిదానాలతో ఏర్పడిన మేడే స్ఫూర్తితో ఈనాటి కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న అనాలోచితం విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కొడ్లు తీసుకొచ్చిందని దానివల్ల దేశంలోని కార్మిక వర్గంపైనా పని గంటల భారం అదనంగా పడుతుందని, కార్మికుల హక్కులని కాలరాస్తుందని కార్మికులకు స్వేచ్ఛ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న




ఎనిమిది గంటల పని దినాన్ని మళ్లీ మన ఓటు వేసి గెలిపించిన నాయకులే 10 గంటలు 12 గంటలు పని చేయాలని చట్టాలు చేయడం సిగ్గుమాలిన చర్య అని, మున్సిపల్ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు అంగన్వాడీ ఆశ వర్కర్స్, కంపెనీలలో పనిచేసే కార్మికులు, ట్రాన్స్ పోర్ట్ రంగం కార్మికులు, ఉద్యోగస్తులు ఐక్యంగా కలిసి ఉద్యమాలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మేడే స్ఫూర్తితో పోరాటాలు చేసి మన హక్కులు సాధించుకోవాలని ఆ పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల దానంజయ్య, వెల్లంకి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి సూపర్వైజర్ దాసరి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి 59వ డివిజన్ గాయత్రి నగర్ బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం బహిరంగ సభ కన్నుల పండుగగా సంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులు వక్తలు శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానంద స్వామీజీ, అధ్యక్షులు వేదాంత గీత శివం పౌండేషన్, ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపాదకులు విశ్వహిందూ మాస పత్రిక తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు, వాణి సక్కుబాయి, దుర్గా వాహిని ప్రాంత సంయోజక్, వక్తల సందేశంతో జైశ్రీరామ్ నినాదాలతో మారు మోగింది. కులాలకు అతీతంగా మనమంతా హిందువులం గడప లోపల కులం, గడప బయట మనమంతా హిందువులం అనే నినాదంతో వక్తలు ఇచ్చిన సందేశాన్ని విని చిన్నారులు పెద్దలు ఆడిన కళా నూత్యాలు సభకి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వందేమాతర గీతంతో ముగించి వచ్చినా అతిధి వక్తలకు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి సత్కరించి అతిథులకు అన్న ప్రసాద వితరణ అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహ్మా రెడ్డి, కోశాధికారి రాఘవేందర్, బస్తి సంఘ పెద్దలు జ్ఞానేశ్వర్, రాములు, దివాకర్, రమేష్, ప్రతాప్ రెడ్డి, రెడ్డప్ప, మహాజన్, కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, భాస్కర్, అనంత రెడ్డి, కిరణ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి,



అమరేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగేశ్వర్రావు, సత్తయ్య, శేఖర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, ప్రేమ్ చందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జేడీ పవన్, కరణ్, సిద్దు, జయశ్రీ, సునీత, మాలతి, సావిత్రమ్మ, హైందవి, రజిని, పద్మ, చందన, నాగశ్రీ, సునంద, తదితర సభ్యులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలంతా దేశ ప్రధాని నరేంద్ర మోడీని విశ్వసిస్తున్నారు : కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో బిజెపి మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలలో బిజెపి ఘన విజయం, తమిళనాడులో డిఎంకే పార్టీ ఓటమి ఉత్సవాలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుతూ, బీజేపీ జిందాబాద్ జై మోదీజి అంటూ టపాకాయలు కాల్చడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వములో దేశ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, వారిపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని, అందుకే ఈ ఘనవిజయాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దక్షిణ భారత దేశంలో బిజెపి రోజు రోజుకు బలోపేతమయ్యిందని, పార్టీని ఆదరించిన రాష్ట్రాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి నేతలు మాజీ కార్పొరేటర్ కిషోర్, జిల్లెల ప్రభాకర్ రెడ్డి, శశిధర్, భూషణం, దాసు, విజయకుమార్, అరుణ జీ, సూర్యప్రకాష్ సింగ్, జయకాంత, రాఘవేంద్ర, రాజేష్ రెడ్డి, ఎస్ భాస్కర్, భూమన తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయము వలిగొండలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామీణ అభివృద్ధి మరియు ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ప్రతి గ్రామంలో 100--200 మంది కూలీలు హాజరు కావడం,అవసరమైన పనులను ముందుగానే సిద్ధం చేయడం,ప్రతి 50 మందికి ఒక మేట్ నియామకం,పని ప్రదేశాల్లో తాగునీరు, టెంట్,ఓ ఆర్ ఎస్ మెడికల్ సదుపాయాలు కల్పించడం పై ఆదేశాలు జారీ చేశారు.యాక్టివ్ జాబ్ కార్డులకు100 శాతం ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ గృహాల టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయడం, 90 పనిదినాలకు ఉపాధి హామీ ద్వారా వేతనాలు చెల్లించడం, నర్సరీలు ఏర్పాటు చేసి






వనమహోత్సవం కోసం పనులు గుర్తించడం పై దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే జే ఎస్ జే బి పనుల అప్లోడ్, పాత పనుల క్లోజింగ్,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ఇంకుడు గుంటలు, సోక్ పిట్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు,మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి జలందర్ రెడ్డి మండల పంచాయతీ ఆఫీసర్ వై ప్రేమలత ఏఈ పిఆర్ సందీప్ రెడ్డి,ఏఈ హౌసింగ్ కిరణ్ ఏఈ హౌసింగ్ అశోక్,ఏపీఓ టి పరశురాములు టెక్నికల్ అసిస్టెంట్లు కె.వెంకట్ రెడ్డి,ఏ. శ్రీనివాసులు, ఏ. నాగార్జున,ఏ. శంకరయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు కె. వెంకటేష్,ఎం. మహేష్,గ్రామ సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కరోబార్లు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ నిర్ణయాల అమలుతో గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు మరియు పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుదల సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.